

ఛలో మాచర్ల.. హై అలర్ట్

- పోలీసుల కవాతు.. దుకాణాల మూత
- 144 సెక్షన్ కొనసాగింపు.. అదుపులో టీడీపీ నేతలు
- పరారీలో ఉన్న ఎమ్మెల్యే పిన్నెల్లి కోసం ఎనిమిది బృందాల గాలింపు
- పిన్నెల్లి లొంగిపోతారని ప్రచారం.. నరసరావుపేటలో పోలీసుల పహారా

నరసరావుపేట, మాచర్ల టౌన్, మాచర్ల రూరల్, రెంటచింతల, కారంపూడి, దాచేపల్లి, పిడుగురాళ్ల, నరసరావుపేట లీగల్, సత్తెనపల్లి, గుంటూ రు, మే 23: వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టుపై వస్తోన్న కథనాలు.. టీడీపీ ఛలో మాచర్ల నేపథ్యంలో గురువారం పోలీసులు అప్ర మత్తమయ్యారు. పోలింగ్ రోజు, మరుసటి రోజు మాచ ర్ల నియోజకవర్గం లో వైసీపీ మూకల దాడిలో గాయప డిన టీడీపీ నేతల పరామర్శ కోసం గురువారం టీడీపీ ఛలో మాచర్లకు పిలుపిచ్చింది. దీంతో ఉమ్మడి గుం టూరు జిల్లావ్యాప్తం గా పోలీసులు అప్రమత్తమ య్యారు. ఎక్కడికక్కడ టీడీపీ నేతలు మాచర్లకు రా కుండా నిర్బంధించారు. మాచర్లలో 144 సెక్షన్ కొనసాగించారు. పట్టణంలో పోలీసులు సీఐ బొప్పన బ్రహ్మయ్య, ట్రైనీ డీఎస్పీ జగదీష్ ఆధ్వర్యాన కవాతు నిర్వహించారు. ఛలో మాచర్ల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముంద స్తు చర్యల్లో భాగంగా దుకాణాల ను మూసివేయించారు. రాయవరం జంక్షన్, కొత్తపల్లి జంక్ష న్, రింగురోడ్డు, నెహ్రూ నగర్, మున్సిపల్ కార్యాలయం వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రెంటచింతల మండల పరిధిలోని పలు గ్రామాల కు సీఆర్‌పీఎఫ్ బల గాలు రంగ ప్రవేశం చేశాయి. 11 గ్రా మాలతో పాటు తుమ్మకోటకు శివారు గ్రామమైన కొత్తగంగరాజు పల్లెలో పర్యటించి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కారంపూడిలో 144 సెక్షన్ కొనసాగుతోంది. పోలీసులు ముందుజాగ్రత్తగా తనిఖీలు చేప ట్టారు. దుకాణాలు మూతపడ్డాయి. దీంతో నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్, నాగులేటి వంతెన తదితర ప్రాం తాలు జనసంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. గురజాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసిన పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు.

నోటీసులు.. నిర్బంధాలు

పల్నాడులో నెలకొన్న పరిస్థితుల రీత్యా ఎవరూ అటు వెళ్లడానికి వీల్లేదని పోలీసు అధికారులు బుధవారమే హెచ్చరికలు జారీ చేశారు. టీడీపీ నేత లు తలపెట్టిన ఛలో మాచర్ల కార్యక్రమాన్ని పోలీసులు ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. టీడీపీ ముఖ్య గురువారం మాచర్ల తరలివెళ్తారనుకున్న టీడీపీ నేతలకు నోటీసులు అందజేశారు. అయినా ముందుజాగ్రత్తగా ఎక్కడికక్కడ నేతలను అదుపులోకి తీసుకున్నారు. మరికొన్ని దగ్గర్ల హౌస్‌అరెస్టులు చేశారు. పోలింగ్ అనంతరం నుంచి గుంటూరులో గృహ నిర్బంధంలో ఉన్న మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఇంటి వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సందర్భంగా పల్నాడులో చలరేగిన ఘటనలపై టీడీపీ ఏర్పాటు చేసిన కమిటీలో సభ్యులుగా ఉన్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. గుంటూరులోని ఆయనకు నోటీసులు అందజేశారు. దీనిపై ఆనందబాబు సీరియస్ అయ్యారు. పాల్వాయి గేటు బాధితుడు శేషగిరికి తోడుగా నిలిచిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావుపై కూడా పోలీసులు దృష్టి సారించారు. గురువారం ఉదయం ఆయన ఇంటి వద్ద పోలీసులు మోహరించి ఆయన ఎటూ వెళ్లకుండా నిర్బంధించారు. అయితే పోలీసుల కన్నుగప్పి ఆయన ఆనందబాబు ఇంటికి చేరుకున్నారు. ఆనందబాబును నిర్బంధించారన్న సమాచారంతో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వడ్లమూడి పూర్ణచం ద్రరావు, నేతలు యాగంటి దుర్గారావు, పాటిబండ్ల బలరాం కోటపాటి రాంబాబు ఆయనింటి వద్దకు చేరుకుని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మాచర్లలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొ మెర దుర్గారావు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి కొమెర శివ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మున్నా రాంబాబు, మంజుల అంజి, కంభంపాటి దానంబాబులను పోలీసులు అదుపులోకి తీసుకుని పట్టణ పో లీస్‌స్టేషన్‌కు తరలించారు. పిడుగురాళ్ల పట్టణ, రూరల్ పరిధిలో 25 మందికి పైగా నేతలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. దాచేప ల్లి మండలం కేశానుపల్లికి చెందిన నెల్లూరి శ్రీనివాసరావు, టీడీపీ మం డల యూత్ అధ్యక్షుడు షేక్ నాయబ్ అబ్దుల్లా తదితరులను పోలీ సులు హౌస్ అరెస్టు చేశారు. గురజాలలో ఎనిమిది మందికి నోటీసులు, ఆరుగురిని హౌస్ అరెస్ట్‌చేసినట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

ప్రజాస్వామ్యంపై పిన్నెల్లికి గౌరవం లేదు : జూలకంటి

చట్టం, ప్రజాస్వామ్యంపై మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గౌరవం లేదని జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శించారు. గంటలో మాచర్ల వస్తానన్న ఆయన.. ఇప్పుడెక్కడ దాక్కున్నారని ఎద్దేవా చేశారు. ఆయన పరారీ వెనక సజ్జల వంటి పెద్దల సహకారం ఉందని ఆరోపించారు. పోలీసులు కూడా ఆయన పరారీకి అన్ని విధాలా సహకరించారన్నారు. పాల్వాయి, కేపీగూడెం, మాచర్ల దాడులపై నామమాత్రపు సెక్షన్లతో కేసులేంటని ప్రశ్నించారు. కేపీగూడెంలో టీడీపీ ఏజెంట్లుగా కూర్చున్న గిరిజనుల్ని కొట్టారని తెలిపారు. గాయపడిన వారిని పరామర్శించేందుకు వెళ్తుంటే పోలీసులు తనను అడ్డుకున్నారని మండిపడ్డారు. అతి త్వరలోనే మాచర్ల వెళ్లి బాధితులను కలిసి న్యాయం చేస్తామన్నారు.

పోలింగ్ అల్లర్ల కేసుల్లో 67 మంది అరెస్టు : ఎస్పీ

పోలింగ్, ఆ తర్వాత జరిగిన అల్లర్ల కేసుల్లో గురువారం 67 మందిని అరెస్టు చేసినట్టు ఎస్పీ మల్లికా గార్గ్ గురువారం తెలిపారు. సిట్ కేసుల్లో 13 మందిని, ఇతర కేసుల్లో 54 మందిని అరెస్టు చేశామన్నారు. ఎన్నికల నేరాల్లో 9 మందికి 41 నోటీస్ ఇచ్చామన్నారు. నరసరావుపేట సబ్ డివిజన్లో ఒకరు, సత్తెనపల్లి సబ్ డివిజన్లో 46, గురజాల సబ్ డివిజన్లో 27 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. నరసరావుపేట సబ్ డివిజన్లో ఐదుగురిపై రౌడీషీట్స్ ఓపెన్ చేశామన్నారు. బైండోవర్‌ను ఉల్లంఘించిన ఐదుగురికి నోటీసులు ఇచ్చామన్నారు. 102 సీఆర్‌పీసీ కింద కేసు నమోదు చేసి ఓ వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

పోలీసులకు పిన్నెల్లి సవాల్

ఈవీఎం ధ్వంసం చేసి అరాచకం సృష్టించి పరారీలో ఉన్న మాచర్ల వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు పోలీసులకు సవాల్‌గా మారింది. రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో పిన్నెల్లి ఏ 1 నిందితుడిగా ఉన్నారు. తెలంగాణలోని సంగారెడ్డి సమీపంలో పిన్నెల్లి పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్నారు. ఎమ్మెల్యే కారును గుర్తించి గన్‌మెన్, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విదేశాలకు పారిపోకుండా ఇప్పటికే లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారు. ఎస్పీ మల్లికాగార్గ్ నేతృత్వంలో ఏఎస్పీ, డీఎస్పీ, నలుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో ఎనిమిది బృందాలు పిన్నెల్లి కోసం గాలిస్తున్నాయి. పిన్నెల్లి నరసరావుపేట కోర్టులో లొంగిపోతారన్న ప్రచారం నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. గురువారం రాత్రి వరకు పిన్నెల్లి అచూకీ పోలీసులకు లభించలేదు. ఈసీ ఆదేశాలతో పిన్నెల్లి కోసం గాలింపును ముమ్మరం చేశారు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అతడిని పట్టుకునేందుకు పోలీసులు కూడా అదే స్థాయిలో వేటాడుతున్నారు. పోలీసు బృందాలు హైదరాబాద్, దాని చుట్టుపక్కల తెలంగాణ జిల్లాల్లో విస్తృతంగా గాలిస్తున్నాయి. పిన్నెల్లి నరసరావుపేట కోర్టులో లొంగిపోవచ్చన్న అనుమానంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పిన్నెల్లి లొంగిపోతారన్న అనుమానంతో పోలీసులు నరసరావుపేట కోర్టు ఆవరణలో భారీ సంఖ్యలో మోహరించారు. ప్రత్యేక భద్రతా చర్యలు కూడా తీసుకున్నారు.

నాడు భయం.. నేడు తెగింపు

పోలింగ్ రోజు పాలువాయిగేట్ 202 బూత్‌లోకి ప్రవేశించి ఎమ్మెల్యే పీఆర్కే ఈవీఎంను ధ్వంసం చేశారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు ఈవీఎంను ధ్వంసం చేశారని పీవో, ఏపీవో సహ జిల్లా పంచాయతీ అధికారి అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే తాము ఇబ్బంది పడతామనే భావంతో ఎన్నికల విధుల్లోని ఉద్యోగులు భయంతో పిన్నెల్లి దుశ్చర్యను దాచారు. ఆ తర్వాత ఈ నెల 21 సాయంత్రం ఈవీఎం ధ్వంసం వీడియో బయటకొచ్చింది. ఏకంగా ఎమ్మెల్యేనే ఈవీఎం ధ్వంసం చేయడంతో ఆ వీడియో వైరల్‌గా మారి కలకలం సృష్టించింది. తొలుత ఈ విషయాన్ని దాచి పెట్టిన అధికారుల్లో కొందరు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది.. తమకు ఏమీ కాదనే తెగింపుతో వీడియోను లీక్ చేసి ఉంటారని సమాచారం. ఇదే అభిప్రాయాన్ని పలువురు ఓటర్లు, వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.



మాచర్లలో నిర్మానుష్యంగా ఉన్న బస్టాండ్ సెంటర్, నాగులేటి వంతెన





మాచర్లలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు



మాచర్ల పట్టణ పోలీస్‌స్టేషన్లో ఉన్న టీడీపీ నేతలు



మాచర్లలో మూతపడ్డ దుకాణాలు



నరసరావుపేట కోర్టు వద్ద మోహరించిన పోలీసులు

వెలుగుచూస్తున్న అరాచకాలు.. అరెస్టులు

- నరసరావుపేటలో పోలీసుల సమక్షంలోనే దాడులు
- మాచర్లలో దాడులు.. హత్యాయత్నాలు

పోలింగ్ రోజు వైసీపీ అరాచకాలు తాజాగా వెలు గు చూ స్తోన్నాయి. రెండు రోజుల క్రితం పోలింగ్ బూత్‌లో ఈవీఎంను పగలకొట్టిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి దుశ్చర్య విషయం తెలిసిందే. తాజాగా నరసరావుపేటలో పోలింగ్ రోజు వైసీపీ మూకల హింసాకాండ వెలుగులోకి వచ్చింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలోనే టీడీపీ కార్యకర్తలు, నేతలపై వైసీపీ రౌడీలు దాడి చేసిన వీడియో దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పట్టణంలోని పల్నాడు రోడ్డు మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ బూత్ వద్ద వైసీపీ మూకలు కర్రలు, రాడ్లతో టీడీపీ శ్రేణులపై దాడులకు తెగబడ్డాయి. టీడీపీ నేతలకు చెందిన కార్లను ధ్వంసం చేశారు. టీడీపీ అభ్యర్థిపై కూడా దాడికి యత్నించారు. ఆయన ఉన్న కారును కూడా ధ్వంసంచేశారు. దాడిలో టీడీపీ నేతలు గాయపడ్డారు. ఈ దాడుల వీడియో దృశ్యాలు సిట్ బృందానికి కూడా టీడీపీ నేతలు ఇచ్చారు.

వెలుగులోకి పిన్నెల్లి అకృత్యాలు..

ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచకాలు కూడా ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. పాలువాయిగేటులోని 202 పోలింగ్ బూత్‌లోకి రామకృష్ణారెడ్డి దూరి ఈవీఎం ధ్వంసం చేసి అడ్డుకునేందుకు ప్రయత్నించిన టీడీపీ ఏజెంట్ శేషగిరిరావు తల పగలకొట్టి, ఓ మహిళను హెచ్చరించిన సంఘటన ఇటీవల వెలుగుచూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పిన్నెల్లి అకృత్యాలు మరికొన్ని ఆయన సొంత మండలమైన వెల్దుర్తి పరిధిలోని కొత్తపుల్లారెడ్డిగూడెంలో జరిగిన సంఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి.

పిన్నెల్లి ఆదేశాలతో కొత్తపుల్లారెడ్డిగూడెం 118, 119, 120 పోలింగ్ బూత్‌లలో, రాయవరం పోలింగ్ బూత్‌లపై వైసీపీ మూకలు దాడులు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న టీడీపీ ఏజెంట్లపై హత్యాయత్నం చేశారు. ఆ బూత్‌ల్లో టీడీపీ ఏజెంట్లుగా ఉన్న కేతావత్ రేఖ్యానాయక్, హనుమంతునాయక్, బాణావత్ చిన మంత్రియానాయక్, మల్లునాయక్, మూఢావత్ అంజినాయక్, తులస్యానాయక్, సంతోష్‌నాయక్‌లపై అక్కడ వేసిన టెంట్లు పడేసి ఆ కర్రలతోనే దాడికి పాల్పడ్డారు. ఈ లోగా ఎమ్మెల్యే పీఆర్కే తన రౌడీ గ్యాంగ్‌తో అక్కడకు చేరుకుని టీడీపీ ఏజెంట్లను బలవంతంగా కార్లో ఎక్కిస్తుండగా రేఖ్యానాయక్ పారిపోగా మాజీ సర్పంచ్ కేతావత్ పాండు, జడ్పీటీసీ రూప్లీబాయి భర్త బాలు, వైసీపీ రౌడీ మూకలు వెంటపడి దాడి చేసి గాయపరిచారు. రేఖ్యానాయక్ మినహా మిగిలిన టీడీపీ ఏజెంట్లను పీఆర్కే తన వాహనంలో మాచర్ల పట్టణానికి తీసుకొచ్చి వదిలివేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రేఖ్యానాయక్‌ను బంధువులు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. మాపైనే ఫిర్యాదు చేస్తారా.. అంటూ వైసీపీ గూండాలు టీడీపీ వర్గీయులపై బరిసెలతో మూకుమ్మడి దాడులు చేశారు. ఈ వీడియోలను టీడీపీ వర్గీయులు బయటపెట్టారు. పోలింగ్ రోజున మాచర్ల మండలం రాయవరం గ్రామంలో 51వ పోలింగ్ బూత్‌లో టీడీపీ ఏజెంట్లు గాలి చంద్రశేఖర్, జాజుల నాగేశ్వరరావు, గాజుల కొండలు ఏజెంట్లుగా కూర్చున్నారు. వైసీపీ రౌడీ మూకలు దొంతగాని జగపతి, ఎంపీటీసీ మట్టా శైలజ భర్త వెంకటేశ్వర్లు, అమరేష్ శ్రీనివాస్‌లు పోలింగ్ బూతుల్లో దూరి తలుపులు వేసి మరీ బెదిరించి, దౌర్జన్యానికి దిగారు. స్పందించిన పోలీసులపై కూడా ఆ ముగ్గురు దుర్భాషలకు దిగి పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగించారు. పోలీసులు బలవంతంగా వైసీపీ మూకలను అక్కడి నుంచి పంపివేశారు.

84 మందికి రిమాండ్

ఎన్నికల సందర్భంగా జిల్లాలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలకు సంబంధించి గురువారం 84 మందికి రిమాండ్ విధిస్తూ స్థానిక ప్రధాన జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి ఆర్ ఆశీర్వాదంపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. దాచేపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఇరుపక్షాలకు చెందిన 33 మంది, పిడుగురాళ్లలో 50 మంది, నరసరావుపేట మొదటి పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక్కరిని అరెస్టు చేసి గురువారం గురజాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఇన్‌చార్జ్ న్యాయమూర్తి ఆశీర్వాదం పాల్ ఎదుట హాజరు పరచగా రిమాండ్ విధించారు. కోర్టు ఆవరణలో మొదటి పట్టణ సీఐ సీహెచ్ కృష్ణారెడ్డి, పిడుగురాళ్ల సీఐ అంజనేయులు, ఎస్ఐలు సంధ్యారాణి, పఠాన్‌రబ్బానీ ఖాన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొట్టించుకున్న మాపైనే కేసులా?

పోలింగ్ రోజు తంగెడ గ్రామంలో జరిగిన పెట్రో బాంబుల దాడి కేసులో 32 మందిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ శివనాగరాజు తెలిపారు. గ్రామంలోని మెయిన్ స్కూల్ వద్ద పెట్రో బాంబులు, రాళ్లు, కర్రలతో జరిగిన దాడికి సంబంధించి వైసీపీకి చెందిన 22 మందిపై టీడీపీకి చెందిన 11 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. వైసీపీ మూకల దాడిలో టీడీపీకి చెందిన ఇద్దరు దివ్యాంగుల దుకాణాలు కాలిపోయాయని, పలువురు గాయపడ్డారని అయినా తమను అరెస్టు చేయడంపై టీడీపీ నాయకులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దెబ్బలు తిన్నది మేమే.. బాంబులు వేయించుకుంది మేమే.. కేసులు కూడా మాపై పెట్టడం ఎంతవరకు సబబు అంటూ మండిపడ్డారు.



రాయవరంలో పోలింగ్ బూత్ మూసివేసి పోలీసును సైతం దుర్భాషలాడుతున్న వైసీపీ మూకలు



నరసరావుపేటలో పోలీసుల సమక్షంలోనే టీడీపీ శ్రేణులపై వైసీపీ మూకల దాడి



నరసరావుపేటలో పోలీసుల సమక్షంలోనే టీడీపీ శ్రేణులపై వైసీపీ మూకల దాడి



మాచర్లలో టెంట్లు పీకేసి కర్రలతో దాడికి తెగబడుతున్న వైసీపీ మూకలు



గుంటూరులో నక్కా ఆనందబాబు, కనపర్తి శ్రీనివాసరావుకు నోటీసులు అందజేస్తున్న పోలీసులు

సాగుకు.. సాకులు



నరసరావుపేట ప్రాంతంలో పొలం దుక్కి దున్నుతున్న రైతు

- ప్రణాళికే సిద్ధం చేయని వ్యవసాయశాఖ
- ఎన్నికల పేరుతో పట్టించుకోని అధికారులు
- రైతులు సమాయత్తమవుతున్నా అందుబాటులో లేని విత్తనాలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

అడపాదడపా వర్షాలు పడుతున్నాయి. ఖరీఫ్‌లో సాధారణం కన్నా ఎక్కువగా వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణ శాఖ చెప్తోంది. వాతావరణ శాఖ చెప్పినట్లే ముందుగానే తొలకరి వర్షాలు మొదలయ్యాయి. వర్షాలతో సాగుకు రైతులు సిద్ధం అంటున్నారు. అయితే వ్యవసాయ శాఖ మాత్రం ఓ అడుగు వెనకే ఉన్నానంటోంది. ఎన్నికల పేరుతో వ్యవసాయశాఖ తాను నిర్వహించాల్సిన బాధ్యతలను విస్మరించింది. ఎన్నికలకు, వ్యవసాయశాఖకు సంబంధం ఏమిటో అర్థం కావడంలేదని రైతులు వాపోతున్నారు. గత ఏడాది తీవ్ర వర్షాభావంతో పంటలు సాగు చేయలేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది ఆశాజనకంగా వర్షాలు పడతాయన్న వాతావరణశాఖ తీపికబురు, వారం నుంచి కురుస్తున్న వర్షాలతో రైతులు కోటి ఆశలతో సాగు సిద్ధమయ్యారు. దుక్కులు దున్నే పనులు చురుగ్గా సాగుతున్నాయి. సాగుకు వేళాయినా ఇందుకు వ్యవసాయ శాఖ సన్న ద్ధంగా లేదు. సాగు ప్రణా ళికే ఇంకా సిద్ధం చేయ లేదు. విత్తన సరఫరాపై దృష్టి సారించలేదు. ఎన్నికల సాకు చూపుతూ వ్యవసాయ శాఖ సాగు విషయంలో ముందస్తు చర్యలు తీసుకోకుం డా మిన్నకు న్నది. ఎన్నిక లకు వ్యవసా యానికి ఎ టువంటి సం బంధం లే దు. అయినా వ్యవసాయ యంత్రాంగం ఇప్పటి వరకు ఖరీ ఫ్ సాగుకు సంబంధించి కనీస చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. గత ఏడాది సాగు కోల్పోయిన రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుండటం వారిని ఆందోళనకు గురిచేస్తోంది.

ఇండెంట్లు కోరని అధికారులు

వివిధ పంటల సాగుకు అవసరమైన విత్తనాలకు సంబంధించి రైతుల నుంచి ఇప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు ఇండెంట్లు సేకరించలేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఖరీఫ్‌లో రైతులు ఏఏ పంటలు ఎన్నెన్ని ఎకరాల్లో సాగు చేస్తారు.. ఏఏ విత్తనాలు అవసరం ఎంత అనే దాని గురించే అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలున్నాయి. సకాలంలో సాగు పనులు చేపట్టకపోతే.. పంట చేతికొచ్చే వేళ ప్రకృతి వైపరీత్యాలు నష్టాన్ని కలిగిస్తాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వరి, మిరప, పత్తి గణనీయంగా సాగు చేస్తారు. వీలైనంత త్వరగా విత్తనాలు అందిస్తే.. విత్తేందుకు పొలాలను రైతులు సిద్ధం చేస్తున్నారు. ముందుగా విత్తన సరఫరాకు అధికారులు ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. సాగులో కీలకమైన భూసార పరీక్షల నిర్వహణలో కూడా అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు న్నాయి.

గత ఖరీఫ్‌లో బీళ్లుగా 2.88 లక్షల ఎకరాలు

గత ఖరీఫ్ కరువు కాలగర్భంలో కలసిపోయింది. పల్నాడు జిల్లాలో 2.88 లక్షల ఎకరాల్లో పంటలే సాగు చేయలేదు. పదేళ్లలో సాగు 41 శాతానికి పడిపోవడం గత ఏడాదే ప్రథమం. పత్తి, వరి సాగు గణనీయంగా పడిపోయింది. జిల్లాలో పంటల సాగు సాధారణ విస్తీర్ణం 4,85,360 ఎకరాలు కాగా 1,96,633 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. 1.55 లక్షల ఎకరాల్లో పత్తి, 1.03 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయలేదు. వరి సాగు రికార్డు స్థాయిలో తగ్గింది. గత ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావం, సాగునీటి కరువుతో సాగును కోల్పోయిన రైతులు ప్రస్తుత ఖరీఫ్‌పై ఆశలు పెట్టుకున్నారు. జూన్‌లో పత్తి సాగుకు పొలాలను రైతులు సిద్ధం చేసుకుంటున్నారు. పత్తి విత్తనాలు, వరి సాగు చేసే భూములకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు. పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నామని జిల్లా వ్యవసాయశాఖాధికారి మురళి తెలిపారు. జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలను 50 శాతం రాయితీపై పంపిణీ చేపట్టామన్నారు. 421 ఆర్‌బీకేల ద్వారా పచ్చిరొట్ట విత్తనం పంపిణీ చేస్తున్నామన్నారు.

వైభవంగా .. రథోత్సవం

- హాజరైన వేలాది మంది భక్తులు

పొన్నూరుటౌన్, మే23: శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మీ సమేత సాక్షి భవనారాయణ స్వామి దివ్య రథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జామున స్వామి వారి బ్రహోత్సవాల్లో భాగంగా కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కళ్యాణ పూజలో ఆలయ అనువంసిక ధర్మకర్త రాజా వాసిరెడ్డి సుధా స్వరూప్ బహద్దూర్ మన్నే సుల్తాన్ కుటుంబంతో కలిసి పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం గురువారం ఉదయం స్వామి వారు ఉభయ దేవేరులతో కలిసి గరుడ వాహనంపై పట్టణ వీధుల్లో విహరించారు. సాయంత్రం ఆలయం వద్ద రథానికి ప్రత్యేక పూజలు జరిపారు. విశ్వక్సేనారాధన, బలిహరణ తదితర పూజా కార్యక్రమాలు జరిపారు. సంప్రదాయం ప్రకారం నిడుబ్రోలుకు చెందిన మేజర్ పీటీ చౌదరి రథం వద్ద స్వామి వారికి తొలి పూజలు నిర్వహించి అర్చక స్వాముల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయ అనువంశక ధర్మకర్త రాజా సుధా స్వరూప్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే వైసీపీ ఎంపి అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మండేపూడి పానకాల రావు, తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్ రథానికి పూజలు చేసిన అనంతరం భక్తుల జయ జయ ధ్వానాల నడుమ రథోత్సవం ముందుకు సాగింది. పట్టణ వీధులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. అర్బన్, రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. 2 గంటలకు పైగా వాహనంపై స్వామి వారు జీబీసీ రోడ్డు గాంధీ బొమ్మ సెంటర్ కసుకర్రు రోడ్డులో విహరించి తిరిగి ఆలయం వద్దకు చేరుకోవటంతో రథోత్సవం ముగిసింది. పొన్నూరు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పట్టణానికి చెందిన ఆర్య వైశ్య సంఘం స్వర్ణపూరి సేవా సంఘం పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్, పలు ధార్మిక సంస్థలు, కొన్ని స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, దద్దోజనం, మజ్జిగ, శీతల పానీయాలను పంచిపెట్టారు.



రథోత్సవానికి విచ్చేసిన మేజర్ పీటీ చౌదరికి స్వాగతం పలుకుతున్న నిర్వాహకులు



అశేష జనవాహిని మధ్య సాగుతున్న భావనారాయణ స్వామి రథోత్సవం

పోలీసుల చేతగానితనంతో పిన్నెల్లి పరారీ

● మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే23: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి పరారీకి ఆంధ్రప్రదేశ్ పోలీసుల పక్షపాత వైఖరి, చేతగానితనం, అసమర్ధతే కారణమని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపిం చారు. గురువారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిన్నెల్లి అరెస్టు విషయంలో పోలీసుల వైఖరి ఎంతమాత్రం నమ్మశక్యంగా లేదని, ముందు అరెస్టు చేశామని, తరువాతేమో అరెస్టు కాలేదని, ఇతర రాష్ట్రాలకో, ఇతర దేశాలకో పారిపోయారనే లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరుగుతున్నది చూస్తుంటే బాధ్యతా యుతమైన అధికారులే ఎమ్మెల్యే పిన్నెల్లిని దగ్గరుండి అన్ని ఏర్పాట్లుచేసి విహార యాత్రకు పంపినట్టు స్పష్టంగా కన్పిస్తుందన్నారు. స్వయంగా ఢిల్లీ నుంచి ఈసీ ఆదేశించినా అరెస్టు చేయకుండా ఎవరి కళ్ళకు గంతలు కడతారని, రాష్ట్ర డీజీపీకి గాని, రాష్ట్ర ఎన్నికల సంఘానికి గాని బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. పోలింగ్ రోజునే వెబ్‌కామ్ ఫుటేజీని ఎందుకు చూడలేదు. కేసు ఎందుకు నమోదు చేయలేదు. సీసీ కెమెరాలో నమోదైనా నిజాలను ప్రజలకు చూపించటంలో విఫలమయ్యారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కళ్ళు తెరిసేవరకు రాష్ట్ర అధికార యంత్రాంగం వైఫల్యం చెందిందని ప్రత్తిపాటి మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర డీజీపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర బలగాలను దించైనా పిన్నెల్లి సోదరులను అరెస్టు చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. అధికారులు ఎవరైనా మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తుందన్న మత్తులో ఉంటే రేపు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.



మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పానకం తాగుతున్న న్యాయమూర్తి రవికుమార్

దుర్గమ్మ సన్నిధిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విజయవాడ(వన్‌టౌన్), మంగళగిరిసిటీ, మే23 : బెజవాడ కనకదుర్గమ్మను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీటీ రవికుమార్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈవో కేఎస్ రామారావు ఆలయ మర్యాదలతో న్యాయమూర్తికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వారు పంచహారతుల సేవలో పాల్గొన్నారు.

మంగళగిరి నృసింహుని సేవలో.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీటీ రవికుమార్ గురువారం సతీసమేతంగా మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఎగువ సన్నిధిలో ఆలయ ఈవో, దేవదాయ శాఖ సహాయ కమిషనరు అన్నపురెడ్డి రామకోటిరెడ్డి, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. జస్టిస్ రవికుమార్ దంపతులు స్వామిని దర్శించుకుని, పానకాన్ని నైవేద్యంగా సమర్పించారు. ఆలయ అర్చకులు న్యాయమూర్తికి తీర్థప్రసాదాలను అంద జేసి క్షేత్ర మహత్యాన్ని వివరించారు.

కౌంటింగ్ రోజు పటిష్ఠ చర్యలు

● పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్

నరసరావుపేట రూరల్, మే 23: పల్నాడు జిల్లాలో జూన్ 4వ తేదీ కౌంటింగ్ రోజు స్ట్రాంగ్ రూములను అభ్యర్థులు ఏజెంట్ల సమక్షంలో తెరిచే విధంగా చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేశ్ లత్కర్, ఎస్పీ మాలికా గార్గ్‌తో కలిసి నరసరావుపేట మండలం కాకాని వద్దగల జేఎన్టీయూలో ఓట్ల కౌంటింగ్ ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఓట్ల లెక్కింపు ఏర్పాటు ప్రకడ్బందీగా చేయాలని, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సిబ్బంది ఎవరు అలసత్వం ప్రదర్శించకూడదని, పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ముందుగానే కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కౌంటింగ్ రోజున నిర్వహించవలసిన విధివిధానాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ మాలికా గార్గ్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం జరుగుతున్న పరిణామాల మీద ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుంది అన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనుమానితులను బైండోవర్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జూన్ ఆరో తేదీ వరకు ఎటువంటి ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం కానీ బాణాసంచాలు కాల్చడం వంటివి గాని నిషేధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రిటర్నింగ్ అధికారిచ జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, రిటర్నింగ్ అధికారి రమణ కాంత్‌రెడ్డి, సరోజ, ఈవీఎం నోడల్ అధికారి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్, ఎస్పీ మాలికా గార్గ్



రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, తదితరులు

విజయ భాస్కరరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

● టీడీపీ నాయకులు వర్ల రామయ్య, దేవినేని ఉమా

● రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు

నరసరావుపేట రూరల్, మే 3: ఎన్నికల విధుల్లో భాగంగా మాచర్ల నియోజకవర్గానికి కంట్రోల్ రూమ్, వెబ్ క్యాస్టింగ్ పర్యవేక్షణ అధికారి విజయ భాస్కర్ రెడ్డి అధికార వైసీపీకి పక్షపాత వైఖరిపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనాకు టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు ఫిర్యాదు చేశారు. విజయభాస్కర్ రెడ్డి సుమారు ఏడేళ్ల నుంచి పల్నాడు ప్రాంతంలో డీఎల్‌పీఓ, డీ.పీ.ఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత సుదీర్ఘకాలం పనిచేస్తున్న అధికారు లను ఆయా జిల్లాల నుంచి బదిలీ చేయడం జరిగింది. కానీ, విజయభాస్కర్ రెడ్డి బదిలీ కాకుండా స్థానిక శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సిఫారసు మేరకు మాచర్ల నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లోకి తీసుకోవడం జరిగిందని ఆరోపించారు.. విజయభాస్కర్ రెడ్డి నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సమీప బంధువు. ఈయన సుదీర్ఘకాలంగా మాచర్లలో విధులు నిర్వహిస్తూ వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే సమాచా రాన్ని గతంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిం దని, పల్నాడు జిల్లా కలెక్టర్ నామమాత్రంగా విచారణ జరిపి విజయభాస్కర్ రెడ్డికి అనుకూలంగా నివేదిక ఇచ్చారని ఆరోపించారు. ఎన్నికల తేదీన పాల్వాయి గేటు గ్రామంలోనే 202 పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను స్థానిక శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పగులగొట్టారు. ఈవీఎంను ధ్వంసం చేసిన సంఘటనను ఉద్దేశపూర్వకంగా వెలుగులోకి రానీకుండా విజయ భాస్కర్ రెడ్డి దాచిపెట్టారు. ఈ అంశలపై పూర్తి స్థాయి విచారణ జరిపి డీపీవో విజయభాస్కరరెడ్డిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.

పోలీసుల తీరు సిగ్గుచేటు

● మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజినేయులు



జీవీ ఆంజనేయులు

వినుకొండ, మే 23: రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం ఎవరి ఆధీనంలో పనిచేస్తుందో ఇప్పటికైనా ఎన్నికల సంఘం చెప్పాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజినేయులు డిమాండ్ చేశారు. నేరుగా పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఒక ఎమ్మెల్యే అందరూ చూస్తూ ఉండగానే ఈవీఎంలను పగలకొడితే గుర్తు తెలియని వ్యక్తి అని కేసు నమోదు చేసిన దగ్గర నుంచి అతడి పరారీ పరిణామాలన్నీ చూసిన ప్రజలందరిలో ఇవే సందేహాలు నెలకొన్నాయన్నారు. స్వేచ్ఛా యుత , పారదర్శక వాతావరణంలో ఎన్నికలు జరిగాయని ఇలాంటి పరిస్థితుల మధ్య ఈసీ ఎలా నమ్మకం కలిగించగలరని ప్రశ్నించారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈసీ, పోలీసుల పనితీరుపై ఈ మేరకు ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈవీఎంను పగల కొట్టిన రౌడీని పట్టుకోలేక పోవడం ఇంత పెద్ద రాష్ట్రంలో పోలీసులు యంత్రాంగానికి, కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో వారిపై అజమాయిషీ కలిగిన ఉన్న ఎన్నికల సంఘానికి సిగ్గుచేటు కాదా అని నిలదీశారు. మే 13 తేదీన ఈవీఎం విధ్వంసమైందని గుర్తించి, తర్వాత రోజు కేసులు పెట్టినప్పుడు హౌస్ అరెస్టు నుంచి తప్పించుకున్న వెంటనే పిన్నెల్లి సోదరులను ఎందుకు వెదికి పట్టుకోలేకపోయారో ఈసీ, పోలీసులు సమాధానం చెప్పాలని జీవీ ప్రశ్నించారు. ప్రస్తుత అరెస్టు ప్రయత్నాలకు ముందురోజు పిన్నెల్లి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చినా పోలీసులకే అతడి జాడ తెలియక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. మాచర్ల పట్టణంలో పీడబ్ల్యూడీ కాలనీలో ఇంట్లో భోజనం చేస్తుండగా తెలుగుదేశం పార్టీ నాయకుడు కేశవరెడ్డి ఆయన అనుచరులపై కత్తులు, రాడ్లతో దాడికి పాల్పడిన ఎమ్మెల్యే సోదరుడు వెంకట్రామిరెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చెయ్యాలన్నారు. నర్సరావుపేటలో ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి వందల మంది అనుచరులతో చేతిలో ఇనుపరాడ్లు పట్టుకుని పోలింగ్ రోజున పట్టణంలో తిరుగుతున్నా పోలీసులు ఉందుకు కట్టడి చెయ్యాలేక పోయ్యారని నిలదీశారు. అదేవిదంగా నర్సరావుపేట తెలుగు దేశం పార్టీ అభ్యర్థి అరవిందుబాబు కారు దహనం చేసిన దుండుగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలమైందని ఆక్షేపించారు. అందుకే కంటుతుడుపు చర్యలు కాకుండా నూతన ఎస్పీ ఇటు వంటి అరాచక శక్తులను అనిచివెయ్యాలని జీవీ కోరారు.




నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన బాపట్ల డీఎస్పీ మురళీ కృష్ణ

హత్యకేసులో నిందితుల అరెస్టు

● వివరాలు వెల్లడించిన బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ

బాపట్ల, మే 23: బాపట్ల పట్టణంలో ఈనెల 15వ తేదీన జరిగిన హత్యకు సంబంధించిన ఆరుగురు నిందితులను గురువారం బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు పట్టణానికి చెందిన ప్రశాంత్ (25) అనే యువకుడిని కొంతమంది యువకులు బాపట్ల పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద హత్య చేసి పరారయ్యారు. మృతుడి అక్క ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా మొత్తం ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మొదటి ముద్దాయి అయిన ఆదిపరెడ్డి కృష్ణారెడ్డికి మృతుడు ప్రశాంత్‌కు గతంలో గొడవలు ఉండటంతో మరో ఐదుగురితో కలిసి ప్రశాంత్‌ను కత్తులతో పొడిచి హత్య చేశారు. కృష్ణారెడ్డి, ఆర్.లక్ష్మయ్య, ద్వారకా చెర్ల లక్ష్మణ్, పంగా రోహిత్, కోమరిక ఈశ్వర్, బి.అంకయ్యలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో పట్టణ సీఐ యు.శ్రీనివాసులు, పట్టణ పోలీసులు పాల్గొన్నారు.



స్వప్నం రాల్చిన అమృతం నాటికలోని ఓ సన్నివేశం

సందేశాత్మకంగా నాటికలు

● ముగిసిన తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటికల పోటీలు

● ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రదర్శనలు

పెదనందిపాడు, మే, 23: మండలంలోని వరగాని అంకమ్మగుడి ఆవరణలో లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ ఆధ్వర్యంలో పోపూరి వీరయ్యచౌదరి కళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల 8వ ఆహ్వాన నాటికల పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీలను మాజీ సర్పంచ్ పోపూరి పుణ్యకుమారి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదటి నాటికగా చైతన్య కళాభారతి కరీంనగర్ వారి స్వప్నం రాల్చిన అమృతం ప్రదర్శించారు. రెండవ నాటికగా అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి మనస్విని, మూడవ నాటికగా ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి విముక్తి ప్రదర్శించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా మానం పురి సత్యనారాయణ, మునుగు నాగభూషణం, అనంత ఉదయరాజులు వ్యవహరించారు. అనంతరం ప్రముఖ సినీ రచయిత దర్శకులు ఎం.సంజీవిని పోపూరి వీరయ్యచౌదరి స్మారక పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాటక రచయిత కందిమళ్ళ సాంబశివరావు, మల్లాది శివన్నారాయణ, వేదిక చైర్మన్ ముత్తవరపు సురేష్, జరుగుల రామారావు, కళాపరిషత్ గౌరవాధ్యక్షులు ముద్దన రామయ్య, అధ్యక్ష కార్యదర్శులు పోపూరి నాగేశ్వరరావు, చెరుకూరి సాంబశివరావు, కమిటీ సభ్యులు బండారు రాంబాబు, చల్లా నాగరాజు, కొర్రపాటి రామారావు, పోపూరి సుధీర్, చెన్నుపాటి సురేంద్రబాబు, పోపూరి శివరామప్రసాద్, కొల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతల హౌస్ అరెస్టు హేయం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, మే 23: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేయలేని పోలీసులు టీడీపీ నేతలను ఎలా అడ్డుకుంటారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈవీఎంలు ధ్వంసంచేసి అరాచకం సృష్టించిన రామకృష్ణారెడ్డి, అతని వర్గీయుల దాడిలో గాయపడి తెలుగుదేశం కార్యకర్తలను పరామర్శించేందుకు తలపెట్టిన ఛలో మాచర్ల కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. పోలీసులు తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని, నేరస్థుడైన ఎమ్మెల్యేను పట్టుకోవడంలో ఆసక్తి చూపలేదన్నారు. అడుగడుగున పోలీసులను అడ్డుపెట్టి టీడీపీ కార్యకర్తల మనోస్థైర్యం దెబ్బతీయలేరన్నారు. గాయపడిన బాధితులు, కార్యకర్తలకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, రాష్ట్ర జిల్లా పార్టీ అండగా ఉంటుందన్నారు. పోలీసుల ఆంక్షలు తొలగించగానే మాచర్ల నియోజకవర్గంలో పర్యటిస్తామన్నారు. కొంతమంది పోలీసు అధికారుల సహకారంతో తప్పించుకున్న పిన్నెల్లి బ్రదర్స్ వైసీపీ రౌడాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు అండగా ఉంటాం

● పల్నాడు ఉపాధ్యాయుల సమాఖ్య చైర్మన్ బి.సంపత్‌బాబు



బి.సంపత్‌బాబు

నరసరావుపేటటౌన్, మే 23: సార్వత్రిక ఎన్నికలలో పల్నాడు జిల్లా మాచర్ల అసెంబ్లీలోని పాల్వాయి గేట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట ప్రిసైడింగ్ ఆఫీసర్‌లకు పల్నాడుజిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ అండగా ఉంటామని పల్నాడుజిల్లా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య చైర్మన్ బి.సంపత్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు తన్నుకొంటుండగా పోలీస్ శాఖచూస్తూ ఉంటే మధ్యలో విధి నిర్వహణలో వున్న ఉపాధ్యాయులపై క్రమశిక్షణా చర్యలు ఆమోదయోగ్యం కాదన్నారు. ఆ బూత్‌లో సిబ్బంది మానసిక నరకం అనుభవించారన్నారు. మహిళా సిబ్బంది తీవ్ర ఆందోళన చెందుతు న్నారని, పోలింగ్‌బూత్‌ల రక్షణ పోలీసు బాధ్యత అని, ఉపాధ్యాయు లం ఎలా అడ్డుకోగలమని ప్రశ్నించారు. పీవో, ఏపీవోలపై తీవ్ర చర్యలకు ఉపక్రమించవద్దని ఎన్నికల సంఘం అధికారులకు సంపత్‌బాబు విజ్ఞప్తి చేశారు.



ఆదిలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజకీయ ప్రముఖులు

మోదుగుల ఆదిలక్ష్మికి ఘన నివాళులు

గుంటూరు, మే 23(ఆంధ్రజ్యోతి): గుంటూరు మాజీ పార్లమెంటు సభ్యుడు, మాజీ శాసనసభ్యుడు మోదుగుల వేణుగోపాలరెడ్డి మాతృమూర్తి మోదుగుల ఆదిలక్ష్మి పెద్దకర్మ కార్యక్రమం గుంటూరు రెడ్డిపాలెం శ్రీరమాధామయిలో జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తాఫా, నూరి ఫాతిమా, మద్దాలి గిరి, అన్నాబత్తుని శివకుమార్, కరణం బలరాం, కరణం వెంకటేష్, మల్లాది విష్ణు, ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ, నామా నాగేశ్వరరావు, మురు గుడు హనుమంతరావు,, లేళ్ళ అప్పిరెడ్డి,మర్రి రాజశేఖర్, కావటి మనోహర్ నాయుడు, వడ్డే శోభనదీశ్వరరావు, రాజకీయ ప్రముఖులు, నాయకులు పాల్గొని ఆదిలక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పించారు.



ప్లాస్టిక్ పైపులు దగ్ధమౌతుండటంతో ఎగిసిపడుతున్న మంటలు

అగ్ని ప్రమాదం.. ప్లాస్టిక్ పైపులు దగ్ధం

గుంటూరు(కార్పొరేషన్), మే 23: పాత గుంటూరు శివార్లలోని శుద్ధపల్లి డొంకలో గల ప్రగతి నగర్ వద్ద గురువారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ప్లాస్టిక్ పైపులు పెద్ద ఎత్తున కాలిపోయాయి. గుంటూరు నగరంలో గత ఆరేళ్ల క్రితం యూజీడీ పనులు చేపట్టిన షాపూర్జీ పల్లోంజీ కాంట్రాక్ట్ సంస్థ ప్రగతి నగర్ సమీపంలో ప్లాస్టిక్ పైపుల స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి నగరంలోని పలు ప్రాంతాలకు పైపులు తరలించి పనులను చేపట్టారు. అయితే గత ఐదేళ్లుగా ఈ పనులు నిలిచిపోయాయి. దీంతో స్టాక్ పాయింట్ లో ఉన్న ప్లాస్టిక్ పైపులు అలాగే నిల్వ ఉండిపోయాయి. ఈ స్టాక్ పాయింట్ సమీపంలో నగరపాలక సంస్థకు చెందిన డంపింగ్ స్టాక్ పాయింట్ ఉంది. అందులో చెత్తకు నిప్పు పెట్టడంతో ఆ మంటలు ఎగసివచ్చి ప్లాస్టిక్ స్టాక్ పాయింట్‌కు అంటుకున్నాయి. దీంతో పైపులు దగ్ధమయ్యాయి. సుమారు 1000కి పైగా పైపులు కాలిపోయాయి. సమాచారం అందుకున్న స్థానిక టీడీపీ, జనసేన పార్టీ నేతలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక శాఖ, పోలీస్, మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. ఫైరింజన్లు చేరుకొని మంటలను అదుపు చేశాయి.

తాడు తీసిన ప్రాణం..

● రోడ్డుకు అడ్డుగా కట్టిన తాడు గమనించక యువకుడి బలి

చేబ్రోలు, మే23: రోడ్డుకు అడ్డంగా కట్టిన తాడు మెడకు బిగుసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం చేబ్రోలులో చోటు చేసుకుంది. మృతుడి బంధువులు, పోలీసుల కథనం ప్రకారం.. చేబ్రోలుకు చెందిన షేక్ తమీజ్ (32) భవన నిర్మాణరంగ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం చేబ్రోలు సెంటర్ నుంచి ఉప్పరపాలెం వైపు ద్విచక్రవాహనంపై వేగంగా వెళ్లుతున్న తమీజ్ రోడ్డుకు అడ్డంగా కట్టివున్న నైలాన్ తాడును గమనించకుండా ముందుకు వెళ్లాడు. దీంతో తాడు మెడకు చుట్టుకుని బిగుసుకుని కింద పడ్డాడు. తల, మెడకు తీవ్ర గాయాలై సంఘటన స్థలంలోనే తమీజ్ మృతి చెందాడు. మృతుడుకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. చేబ్రోలు పోలీసులు సంఘటనపై విచారణ జరుపుతున్నారు.

బ్లేడ్ బ్యాచ్ ముఠా సభ్యులు ఇద్దరు అరెస్టు

● అపహరించిన కారు స్వాధీనం.. ● నిందితులకు రిమాండ్

విజయవాడ, మే23: బబ్బూరి గ్రౌండ్ సమీపంలో యాజమానిని గాయపరిచి కారును అపహరించిన కేసులో భవానీపురం పోలీసులు ఇద్దరు బ్లేడ్ బ్యాచ్ సభ్యులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మహానాడుకు చెందిన జోగి వెంకటేశ్వరరావు ఈ నెల 21వ తేదీ రాత్రి 8 గంటలకు తన కారులో కిరాయికి పలువురిని ఎక్కించుకుని భవానీపురం వచ్చాడు. వారిని దింపి బబ్బూరి గ్రౌండ్ వైపునకు వెళుతుండగా ఇద్దరు కారును అడ్డగించి కారులో ఉన్న వెంకటేశ్వరరావును బయటకు లాగి కొట్టి గాయపరిచారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో భవానీపురం పోలీస్ కాలనీ రైతు బజార్ సమీపంలో ఉంటున్న బ్లేడ్ బ్యాచ్ సభ్యుడు పెయ్యల తరుణ్‌కుమార్ (25), వాంబేకాలనీ ప్లాట్ నెంబర్ 130లో ఉంటున్న బ్లేడ్ బ్యాచ్ సభ్యుడు ఓలేటి విఘ్నేశ్వరరావు ఆలియాస్ విగ్గు (20)ను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద ఉన్న కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించింది. తరుణ్‌కుమార్‌పై సుమారు 10 కేసులకు పైగా ఉండగా, విఘ్నేశ్వరరావుపై ఐదారు కేసులు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితులు ఒంటరిగా ఉన్నవారిని గుర్తించి వారిపై దాడి చేసి వారి వద్ద ఉన్న విలువైన వస్తువులు, డబ్బులు అపహరిస్తుంటారని పోలీసులు తెలిపారు.

రైతులను హింసించిన ప్రభుత్వం కూలక తప్పదు

● 1619వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్లూరు, మే 23: రైతులను హింసపెట్టిన ప్రభుత్వం కూలక తప్పదని అమరావతికి 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న ఆందోళనలు నిరసన దీక్షలు గురువారం నాటికి 1619వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. జూన్ 4తో రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు. ఎన్నో పరిశ్రమలొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కలగాల్సి ఉండగా సీఎం ఆడిన మూడు ముక్కలాటతో అన్నీ వెళ్ళి పోయాయని, రైతులకు కంటిమీద కనుకు లేకుండా చేశాడని, ఐదు కోట్ల మంది అమరావతి కలను రూపులేకుండా చేశాడని జగన్‌రెడ్డిపై మండిపడ్డారు. అమరావతి అభివృద్ధి చేయండి.. ఆ తరువాత మూడు కాకపోతే, 30 రాజధానులు పెట్టుకోమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు, దీక్షలు కొనసాగుతున్నాయి.



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161,172
చికెన్ విత్ స్కిన్	292.00
చికెన్ స్కిన్ లెస్	302.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



ఆర్వో కీర్తి చేకూరికి వినతిపత్రం ఇస్తున్న నసీర్

పిన్నెల్లిని వెంటనే అరెస్టు చేయాలి

● తూర్పు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్

గుంటూరు, మే 23(ఆంధ్రజ్యోతి): ఈవీఎంలను ధ్వంసం చేసి ఇష్టానుసారంగా రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎలక్షన్ కమిషన్, పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని తక్షణమే అరెస్టు చేయాలని గుంటూరు తూర్పు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ డిమాండ్ చేశారు. గుంటూరు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరికి గురువారం ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పోస్టల్ బ్యాలెట్ ఎలా భద్రపరిచారో ఆమెను అడిగి తెలుసుకున్నారు. గుంటూరు తూర్పులో పోస్టల్ బ్యాలెట్ 3 వేలకు పైగా ఉన్నందున పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు ప్రతి 500 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు ఒక టేబుల్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన కోరారు. ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిర్ణయం తీసుకుంటానని ఆమె చెప్పారు. నాగార్జున యూనివర్సిటీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు సంబంధించిన వెబ్ లింకును ఇవ్వాలని ఆయన ఆర్వోని కోరారు. సర్వీస్ ఓటుకి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమును పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరిచి సర్వీస్ పోస్టల్ బ్యాలెట్‌ను భద్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, జాగర్లమూడి శ్రీనివాస్, గోళ్ళ ప్రభాకర్, మహంకాళి నరసింహారావు, వేల్పూరి కిరణ్, దయారత్నం, హఫీజ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన నసీర్

గుంటూరు, మే 23(ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రగతి నగర్‌లో గురువారం జరిగిన భారీ అగ్ని ప్రమాద ఘటనా ప్రాంతాన్ని గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ పరిశీలించారు. ఘటన గురించి తెలిసిన మరుక్షణం అక్కడికి చేరుకున్న ఆయన పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ప్రగతి నగర్‌కు చెందిన టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు అగ్నిమాపక, విద్యుత్, పోలీసు, మున్సిపల్ అధికారులకు సమాచారం అందించడంతో పరిస్థితి త్వరగా అదుపులోకి వచ్చింది. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే ముస్తఫా, వైసీపీ నాయకుల నిర్లక్ష్యం కారణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు దాదాపు నాలుగున్నరేళ్లుగా నిలిచిపోయాయని, సామగ్రిని గాలికి వదిలేశారని, అందువల్లే అవి దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లిందని విమర్శించారు.

మిజోరాం గవర్నర్‌ను కలిసిన యలమంచిలి శివాజీ



మిజోరాం గవర్నర్, ముఖ్యమంత్రితో యలమంచిలి శివాజీ

గుంటూరు, మే 23(ఆంధ్రజ్యోతి): మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబును రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ కలిశారు. మిజోరాం గవర్నర్ కార్యాలయంలో జరిగిన భేటీలో వారు పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. దాదాపు 52 ఏళ్ల క్రితం జరిగిన జై ఆంధ్రా ఉద్యమంలో మొదలైన వారి రాజకీయ ప్రస్థానాన్ని, వేర్వేరు రాజకీయ స్రవంతుల్లో వున్నా వారి మధ్య కొనసాగిన అనుబంధాన్ని గురించి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా శివాజీని గవర్నర్ హరిబాబు సన్మానించారు. కాగా ఈ భేటీలో మిజోరాం ముఖ్యమంత్రి లల్దుహోమా, మాజీ ముఖ్యమంత్రి జోరాంతంగా, మిజోరా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రేణు శర్మ, మిజోరాం పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ లాల్‌రంఘక తదితరులు పాల్గొన్నారు.

అంబటి బతుకంతా మార్ఫింగే: కనపర్తి శ్రీనివాసరావు



కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, మే 23(ఆంధ్రజ్యోతి): మంత్రి అంబటి రాంబాబు బతుకంతా మార్ఫింగేనని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు మండిపడ్డారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను విధ్వంసం చేసిన వీడియో బయటకు ఎలా వచ్చిందని మంత్రి అంబటి రాంబాబు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. వీడియో ఎలా బయటకు వస్తే ఏంటి? జరిగింది వాస్తవమా కాదా అనేది ముఖ్యమని అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలోని కొందరు సీనియర్ పోలీసు అధికారులే పిన్నెల్లి సోదరులను రాష్ట్రం దాటించి నాటక మాడుతున్నారని ఆయన ఆరోపించారు. వందలాది మంది ఓటర్లు, పోలింగ్ సిబ్బంది కళ్లెదుట సంఘటన జరిగితే అంబటి సిగ్గు విడిచి ఎలా మాట్లాడతాడని ప్రశ్నించారు. ఈవీఎం ధ్వంసాన్ని అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ శేషగిరిరావుపై తీవ్రంగా దాడిచేసి, తల పగల గొట్టి చంపటానికి ప్రయత్నిస్తే పిన్నెల్లిపై 307సెక్షన్ కింద హత్యాయత్నం కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేవలం దొంగా- పోలీసు ఆట మాత్రమే ఆడుతున్నారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సైతం ఫుటేజ్ బయటకు ఎలా వచ్చిందో తెలియదని మాట్లాడ టం ఆశ్చర్యంగా ఉందన్నారు. వైసీపీకి అధికార ప్రతినిధిగా పేరుగాంచిన పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి విజయభాస్కరరెడ్డి జిల్లా వెబ్ కాస్టింగ్ అధికారిగా ఉన్నాడన్న విషయం అంబటి మర్చిపోయినట్లుందని అన్నారు. అనేక నేరాలకు పాల్పడిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని భవిష్యత్తులో ఏ ఎన్ని కల్లో కూడా పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలని కనపర్తి డిమాండ్ చేశారు.

ముగిసిన నృసింహుడి జయంత్యుత్సవాలు



ఉభయ దేవేరులతో గ్రామోత్సవంలో పాల్గొన్న లక్ష్మీనృసింహ స్వామి

మంగళగిరి సిటీ, మే 23: మంగళాద్రి క్షేత్రంలో ఐదు రోజులుగా జరుగుతున్న నృసింహుని జయంత్యుత్సవాలు గురువారంతో ముగిశాయి. దిగువ సన్నిధిలోని కృష్ణ దేవరాయ ముఖమండపంలో ఉదయం నారసింహ మూలమంత్ర హోమం, యాగ శాలలో మహాపూర్ణాహుతి, స్వామికి శాంతి కల్యాణం నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవీ, భూదేవీ సమేత నృసింహస్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం చేశారు. దేవస్థానం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం మెయిన్ బజారు మీదుగా మిద్దె సెంటరును చేరుకుని తిరిగి అదేమార్గంలో ఆలయానికి విచ్చే సింది. దేవస్థానం ఈవో, దేవదాయశాఖ సహాయ కమిషనరు అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాసవీ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ, భక్త బృందం ప్రతినిధులు ఆలేటి నాగలక్ష్మి, గాదం శెట్టి సుజాత, కనకదుర్గ, భారతి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ధాన్యం వ్యాపారి నుంచి డబ్బులు ఇప్పించండి సారూ..

● డీఆర్వోకు రైతులు వినతిపత్రం అందజేత

గుంటూరు(తూర్పు), మే 23 : ధాన్యం, మొక్కజొన్నలు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్న శ్రీబాలాజీ ఎంటర్ ప్రైజెస్ యాజమాని గురునాథంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఆధ్వర్యంలో తాడికొండ, మంగళగిరి ప్రాంతాలకు చెందిన రైతులు డీఆర్వో పెద్ది రోజాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ తాడికొండ, నిడమర్రు, అమృతలూరు, వల్లభాపురం గ్రామాలకు చెందిన రైతుల వద్ద సదరు వ్యాపారి దాదాపు రూ.50 లక్షల విలువ కలిగిన ధాన్యం, మొక్కజొన్నలు కొనుగోలు చేశాడని వివరించారు. దానికి సంబంధించి ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని, అప్పటి నుంచి తిరుగుతున్నా సదరు వ్యాపారి పట్టించుకోవడం లేదని వాపోయారు. సదరు వ్యాపారిపై చర్యలు తీసుకుని, రావాల్సిన డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు నెల్లూరి సుబ్బారావు, మర్రెడ్డి సాంబిరెడ్డి, గోగినేని హరిబాబు, లాం హరినాథబాబు, రైతు సంఘ నాయకులు కొల్లి రంగారెడ్డి, పి.జమలయ్య, కేవీవీ ప్రసాదు తదితరులు ఉన్నారు.

ఓట్ల లెక్కింపునకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

● సీఈవోకు నివేదించిన కలెక్టర్



సీఈవో మీనా నిర్వహించిన వీసీకి హాజరైన కలెక్టర్, కమిషనర్

గుంటూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి సీఈవో మీనా సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపునకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని నాలుగు బ్లాక్‌లలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపునకు కౌంటింగ్ హాల్స్‌లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్స్‌లో ఇంటర్నెట్ సౌకర్యం కోసం లీజ్‌డ్ లైన్లు ఏర్పాట్లు రెండు రోజుల్లో పూర్తి అవుతుందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేశామన్నారు. మీడియా సెంటరులోను ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందన్నారు. ఓట్లు లెక్కింపునకు సంబంధించి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున సాయంత్రం 4 గంటల నుంచి ఆరు గంటల్లోపు లెక్కింపు పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా వీవీ ప్యాట్‌ల ఓట్లు లెక్కింపు సాయంత్రం ఆరుగంటలకు పూర్తి అయ్యేలా ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళగిరి నియోజకవర్గంలో 40 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, ఓట్లు లెక్కింపు 22 రౌండ్లు ఉన్నందున రాత్రి 8 గంటలకు కౌంటింగ్ పూర్తయ్యే అవకాశం ఉందని, మిగతా నియోజకవర్గాలు సాయంత్రం 4 గంటలకే కౌంటింగ్ పూర్తి అవుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఓట్లు లెక్కింపునకు సంబంధించి మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఉద్యోగులను శిక్షణకు కేటాయించటం జరిగిందని, మే 27, 28 తేదీలలో మొదటి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. జూన్ 2న రెండవ ర్యాండమైజేషన్ చేసి కౌంటింగ్ సిబ్బందికి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెండవ విడత శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఆర్వో భీమారావు, ఐటీ నోడల్ అధికారి రఘు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూజివీడు సీడ్స్ కన్సల్టెంట్ డాక్టర్ రోశయ్య

నూజివీడు సీడ్స్‌తో మేలైన వంగడాలు

గుంటూరు(తూర్పు), మే23: నూజివీడు సీడ్స్ సంస్థ స్థాపించి యాభై సంవత్సరాల కాలంలో మేలైన వంగడాలు అందించి రైతులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చిందని నూజివీడు సీడ్స్ కన్సల్టెంట్ డాక్టర్ బి.రోశయ్య అన్నారు. సబీజ్ కిసాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గుంటూరు రూరల్ మండల పరిధిలోని ఏటుకూరు రోడ్డులోని కృష్ణసాయి ఎంటర్ ప్రైజెస్ గోడౌన్‌లో రైతుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధిక మొక్కల సాంద్రతతో అధిక దిగుబడికి నూజివీడ్ సీడ్స్ రకాలను సాగు చేయాలని పత్తి రైతులకు సూచించారు. కార్యక్రమంలో సంస్థ డిప్యూటి రీజనల్ మేనేజర్లు వి.శ్రీనివాసరావు, ఏ.శ్రీనివాసరావు, కన్సల్టెంట్ కే.దలవి సాయి, పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

వైభవంగా అన్నమయ్య జయంతి

గుంటూరు(తూర్పు), మే 23 : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో గురువారం అన్నమయ్య జయంతి అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు సతీష్‌స్వామి ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు ప్రత్యేక అర్చనలు, అలంకరణ జరిగాయి.

పిన్నెల్లి లొంగుబాటు వదంతులతో కోర్టు వద్ద పోలీసుల మోహరింపు

గుంటూరు, మే 23 : పోలింగ్ రోజు ఈవీఎం ధ్వంసం కేసులో నిందితుడిగా ఉన్న మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోర్టులో లొంగిపోయే అవకాశం ఉందంటూ వచ్చిన వదంతులతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం జిల్లా కోర్టు వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు. గురజాల లేదంటే నరసరావుపేట కోర్టులో లొంగిపోయే అవకాశం ఉందంటూ వార్తలు వచ్చాయి. అయితే అదే సమయంలో అక్కడ బలగాలను మోహరించడంతో పోలీసుల దృష్టి మరల్చి గుంటూరు కోర్టులో లొంగిపోయే అవకాశం కూడా లేకపోలేదని పోలీస్ అధికారులు భావించారు. ఈ నేపథ్యంలో జిల్లా కోర్టులోకి ప్రవేశించే అన్ని గేట్లు వద్ద పోలీసులు పహార కాశారు. పిన్నెల్లి కోర్టులో లొంగిపోయేందుకు వస్తే అరెస్టు చేయాలని భావించారు. కాగా హైకోర్టులో ఎమ్మెల్యే పిన్నెల్లికి ఊరట లభించడంతో గురువారం రాత్రి పిన్నెల్లి ఎపిసోడ్ ఉత్కంఠకు తెరపడింది.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

గుంటూరు, మే 23: స్థానిక అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నిపొట్టి శ్రీరాములునగర్ రెండో లైన్‌లో జరిగిన చోరీ కేసులో నిందితుడిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాలు ప్రకారం పొట్టి శ్రీరాములునగర్ రెండో లైన్‌కు చెందిన పావని పిల్లలకు వేసవి సెలవులు కావడంతో ఇంటికి తాళం వేసి ఊరెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలో ఉన్న సుమారు 18 సవర్ల ఆభరణాలను అపహరించుకుపోయారు. బాధితురాలు పావని ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీనిలో భాగంగా ఇంటి సమీపంలోని సీసీ కెమెరాలో నిందితుడి కదలికలు రికార్డు అయ్యాయి. దాని ఆధారంగా నిందితుడు బాధితురాలు పావనికి దూరపు బంధువైన ఏటీ అగ్రహారం 12వ లైన్‌కు చెందిన వెంకటేశ్వర్లుగా గుర్తించారు. ఈ మేరకు గురువారం అతడిని అరెస్టు చేసి అతని నుంచి 18 సవర్ల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

● ఆర్వో రాజకుమారి



ఎంజియల్ 35 సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో రాజకుమారి

మంగళగిరి సిటీ, మే 23: మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి జూన్ 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు సహకరించాలని జాయింట్ కలెక్టరు, మంగళగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజకుమారి కోరారు. మంగళగిరి ఆర్వో కార్యాలయంలో గురువారం ఆమె వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు, కౌంటింగ్ ఏజెంట్లతో సమావేశం ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ వివరాలను తెలియజేశారు. ఆర్వో రాజకుమారి మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సివిల్, మెకానికల్ బ్లాకు మొదటి అంతస్తు రూమ్ నెం: 206లో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. 4వ తేదీ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అభ్యర్థులు, వారి తాలూకా ఏజెంట్లు ఉదయం ఆరున్నర గంటల కల్లా కౌంటింగ్ హాలుకు చేరుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లు లోపలికి అనుమతించరని చెప్పారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల సిబ్బందికి సహకరించాలని, కౌంటింగ్ హాల్లో ప్రశాంతతకు భంగం కలిగించని కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్‌ను కౌంటింగ్‌కు ముందురోజు సాయంత్రం అభ్యర్థులు ఏజెంట్ల సమక్షంలో యూనివర్సిటీలోని మెకానికల్ బ్లాకు మొదటి అంతస్తు రూమ్ నెం.216లో భద్రపరుస్తారన్నారు. కౌంటింగ్ హాల్లో ఈవీఎం ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం మూడు టేబుళ్లు, ఈటీపీబీఎస్ లెక్కింపునకు ఒక టేబుల్ ఏర్పాటు చేస్తా మని, టేబుళ్ల వారీగా కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని ఆర్వో రాజకుమారి సూచించారు.

వర్తమాన సమాజానికి బౌద్ధం అవసరం

● ఆచార్య నూతలపాటి అరవింద్



బుద్ధ పూర్ణిమ వేడుకల్లో ప్రసంగిస్తున్న ఆచార్య నూతలపాటి అరవింద్

మంగళగిరి సిటీ, మే 23: వర్తమాన సమాజంలో అనేక సమస్యల పరిష్కారానికి బౌద్ధం దారిచూపుతుందని సెంటర్‌ఫర్ సోషల్ సైకాలజీ ప్రెసిడెంట్ ఆచార్య నూతలపాటి అరవింద్ అన్నారు. గౌతమబుద్ధుని జయంతిని పురస్కరించుకుని మానవతా వేదిక ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మంగళగిరి వైష్ణవి కల్యాణ మండపంలో బుద్ధ పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరవింద్ మాట్లాడుతూ బౌద్ధం ఆచరిస్తున్న దేశంలోని ప్రజల జీవనశైలి అభివృద్ధి పథంలో నడుస్తుందని చెప్పారు. మనదేశంలో నడయాడిన బౌద్ధం ఎల్లలు దాటి విశ్వవాపితమైందని గోలి మధు అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. సైకాలజిస్టు ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ నైతికత పునాదుల మీద నడిచేదే బౌద్ధమన్నారు. నేటి సైకాలజిస్టులు సైతం బుద్ధుడి మార్గాన్ని తాకకుండా ముందుకు వెళ్లలేరని చెప్పారు. మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ మానవజాతి మనుగడ కోసం, సమాజంలోని రుగ్మతలను నిర్మూలించడం కోసం 2,500 సంవత్సరాల క్రితమే గౌతమ బుద్ధుడు బౌద్ధ ధర్మాన్ని రూపొందించారని తెలిపారు. అనంతరం అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు గూడూరు సీతామహాలక్ష్మీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి బుద్ధ విహార అధ్యక్షుడు రేఖా కృష్ణార్జున రావు, సాహిత్య, కళారంగ, ప్రజాసంఘాల ప్రముఖులు పామర్తి రవి, కంచర్ల కాశయ్య, కట్టా కళాధర్‌రెడ్డి, పొట్లాబత్తుని లక్ష్మణరావు, తాటిపాముల లక్ష్మీపెరుమాళ్లు, నన్నపనేని నాగేశ్వరరావు, దామర్ల కుబేరస్వామి, ఆకురాతి శంకరరావు, గోలి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుని మార్గం అనుసరణీయం : వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

గుంటూరు(కార్పొరేషన్), మే 23: భారతదేశం ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యల పరిష్కారానికి బుద్ధుడి మార్గం అనుసరణీయమని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. నగరంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో బుద్ధ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్ అరవింద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ బౌద్ధమతం నేడు ప్రపంచంలో నాలుగో మతంగా కొనసాగుతుందని, ప్రపంచ జనాభాలో ఏడు శాతం మంది బౌద్ధ ధర్మాన్ని ఆచరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణుడు ప్రత్యూష సుబ్బారావు, మానవత చైర్మన్ పావులూరు రమేష్ ప్రసంగించారు. ఈ ఏపీ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి డి.దేవరాజ్, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ.నారాయణరెడ్డి, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు మధు, పిరమిడ్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు వెలగపూడి లక్ష్మణరావు, భారత్ బచావో జిల్లా అధ్యక్షుడు బత్తుల కోటేశ్వరరావు, మేలుకో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి రామేశ్వరరెడ్డి, మహిళానేతలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు బుద్ధుని విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.

3.25 లక్షల మంది వయోజనులకు క్షయ నివారణ టీకా

● ఆరోగ్య శాఖ జేడీ డాక్టర్ తాళ్లూరి రమేష్



వ్యాక్సినేషన్ పరిశీలిస్తున్న జేడీ డాక్టర్ రమేష్

గుంటూరు (మెడికల్), మే 23 : రాష్ట్రంలోని 12 జిల్లాల్లో వయోజనులకు క్షయ వ్యాధి నివారణకు ఇస్తున్న బీసీజీ టీకాను ఇప్పటి వరకు 3,24,964 మందికి ఇచ్చినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త సంచాలకులు (క్షయ) డాక్టర్ తాళ్లూరి రమేష్ వెల్లడించారు. ఆయన గురువారం నగరంలోని గోరంట్ల, మల్లికార్జునపేట, నాజ్‌సెంటర్, గుంటూరు వారితోట, ఓల్డ్‌క్లబ్ రోడ్, ఐపీడీ కాలనీ, శ్రీనివాసరావుతోట తదితర ప్రాంతాల్లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. జిల్లాలో ఆశించిన రీతిలో ఈ వ్యాక్సినేషన్ జరగడం లేదని, వైద్య సిబ్బంది మరింత అంకితభావంతో పని చేసి లక్ష్యాలను సాధించాలని ఆయన ఉద్బోధించారు. ప్రతి గురువారం వ్యాక్సినేషన్ జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీసీజీ టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు.

క్షయ నిర్మూలనకు ప్రభుత్వం కృషి

తాడేపల్లి టౌన్, మే 23: క్షయవ్యాధి నిర్మూలించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తుందని, స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ ప్రశాంత్ అన్నారు. గురువారం తాడేపల్లి పీహెచ్‌సీని సందర్శించారు. అనంతరం ఉండవల్లి 1 సచివాలయంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి వ్యాక్సినేషన్ తీసుకుంటున్న వారితో మాట్లాడి పలు సూచనలు చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శాంతకుమారి మాట్లాడుతూ 60 ఏళ్ల దాటిన వారందరూ బీసీజీ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. సీహెచ్‌వో గురుకుమార్ మాట్లాడుతూ వ్యాక్సిన్ చేయించుకున్న తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పూర్తి వివరాలకు సచివాలయాల ఏఎన్ఎంలను సంప్రదించాలన్నారు.

నిరంతర కృషి, అంకితభావంతో మెరుగైన ఫలితాలు

గుంటూరు(విద్య), మే 23: విద్యార్థులు నిరంతర కృషితోపాటు, అంకిత భావంతో ఉంటే మెరుగైన ఫలితాలు సాధిస్తారని సీఐడీ ఎస్పీ కేజీవీ సరిత అన్నారు. గురువారం సాయంత్రం జేకేసీ కళాశాల రోడ్డులోని ఫంక్షన్ హాలులో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్, ఆతుకూరి వెంకటలక్ష్మీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పది, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన సత్కార సభలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు నైతిక విలువల్ని ఏనాడు విస్మరించరాదని, కనిపెంచిన తల్లిదండ్రుల్ని, చదువుచెప్పిన గురువుల్ని నిత్యం స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవీఎల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ఆతుకూరి సుబ్బారావు, సైకాలజీ అధ్యాపకురాలు నళిని, డాక్టర్ వివి రామకుమార్, కిట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎంఎస్ఎస్ సాయి తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో సీఐడీ ఎస్పీ కేజీవీ సరిత తదితరులు

ఏఐఎఫ్ఎస్ ర్యాంకర్ తమ్మల కృష్ణచైతన్యకు ఘన సత్కారం



తుమ్మల కృష్ణచైతన్య దంపతుల్ని సత్కరిస్తున్న మిత్రులు, శ్రేయోభిలాషులు

గుంటూరు(విద్య), మే 23 : ఇటీవల ప్రకటించిన అఖిల భారత ఫారెస్టు సర్వీస్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 74వ ర్యాంకు సాధించిన తుమ్మల కృష్ణచైతన్యను ఆయన శ్రేయోభిలాషులు, మిత్రులు గురువారం సత్కరించి విజయోత్సవాలు నిర్వహించారు. స్థానిక నగరాలు సెంటర్‌లోని స్వగృహ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమానికి కృష్ణచైతన్య కుటుంబ సభ్యులు, మిత్రులు గొంది బుచ్చిబాబు తదితరులు హాజరయ్యారు. కృష్ణచైతన్య దంపతుల్ని ఘనంగా సత్కరించారు. చైతన్య కళాశాల ప్రిన్సిపల్ అవధానం ఉమామహేశ్వరరావు, సాయి సంగీత కళానిలయం సభ్యులు కృష్ణచైతన్యను అభినందించారు.

పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

గుంటూరు, మే 23: స్థానిక అరండల్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంజీవయ్య నగర్ మెయిన్ రోడ్డుపై బుధవారం కంచర్ల దేవానందం అలియాస్ దేవ హత్య కేసులో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దేవాతో పాటు అదే కారులో వచ్చి హత్య చేసిన ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. కాగా హత్యకు సూత్రధారిగా అనుమానిస్తున్న జ్యోతిరాజు, అదేవిధంగా స్టీఫెన్ అలియా సందీప్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. హత్యకు వివాహేతర సంబంధం, ఆర్థిక లావాదేవీలే కారణమని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్న నిందితులు పట్టుబడితే గానీ కేసులో మిస్టరీ వీడ నుంది.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మంగళగిరి, మే 23: విద్యుత్‌లైన్ల మరమ్మతుల్లో భాగంగా మంగళగిరి మండలం నవులూరు గ్రామంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ అక్కల సత్యనారాయణ తెలిపారు. మక్కెవారిపేట, గోలివారి తోట, బాపనయ్యనగర్, ఈఎస్ఆర్ గార్డెన్స్, పుట్టతోట రోడ్డు, ఉడాకాలనీ, శిబిరం, బాపూజీ నగర్, టిడ్కో సముదాయంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తారని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

703 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, మే 23: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో గురువారం జరిగిన వేలంలో 703 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.10,200, గరి ష్ఠధర రూ.14,811, మోడల్‌ధర రూ.14,500 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.10,200 గరిష్ఠధర రూ.14,800, మోడల్ ధర రూ.14,440 పలికాయి.

మహిళలు ఆర్థికాభివృద్ధిని మెరుగుపరుచుకోవాలి

● ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

పెదనందిపాడు, మే 23: శిక్షణ పొందిన మహిళలు నైపుణ్యత పెంపొందించుకొని ఆర్థికాభివృద్ధి సాధించుకోవాలని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో నెల రోజులుగా జరుగుతున్న కుట్టుమిషన్ శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించినప్పుడే దేశం, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. స్వగ్రామం అభివృద్ధికి చేయూతనందిస్తున్న నాట్స్ అధ్యక్షుడు బాపయ్యచౌదరిని ప్రత్యేకంగా అభినందించారు. విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలోని విద్య, వృత్తి నైపుణ్యాలను నేర్పుకునేందుకు కృషిచేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు బాపయ్యచౌదరి అందించిన కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుర్రం జాషువా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాశం రామారావు, మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, విజ్ఞాన కేంద్ర నిర్వహకులు దొప్పలపూడి రమేష్‌బాబు, కాపు శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్తలు దాసరి శేషగిరిరావు, అరవపల్లి కృష్ణ, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నరిశెట్టి ఆచారి, గేరా మోహనరావు పాల్గొన్నారు.

దేవుడిమాన్యం భూమిలో అక్రమ నిర్మాణాల తొలగింపు

ఎఫెక్ట్



సిమెంట్ పోల్స్‌ను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న దేవదాయశాఖ ఏవో నారాయణ


తాడికొండ, మే 23: దేవుడి మాన్యం భూమిలో అక్రమంగా నిర్మించిన సిమెంట్స్ పోల్స్‌ను దేవదాయశాఖ ఏవో నారాయణ ఎక్స్‌కవేటర్ సాయంతో గురువారం తొలగించారు. ఈనెల 21వ తేదీన ఆంధ్రజ్యోతిలో దేవుడి మాన్యం భూమి కబ్జాకు యత్నం అనే శీర్షికతో ప్రచురించారు. తాడికొండలోని వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూముల సర్వే నెంబరు 100, 170ఏ, 120, 99లో 15.45 ఎకరాలు దేవుడి మాన్యం ఉంది. దీనిలో సుమారు 60 సెంట్ల భూమిని చదును చేసి రాత్రి రాత్రికే గోతులు తీసి సిమెంటు పిల్లర్లు వేశారు. విషయం తెలుసుకున్న అధికారులు దేవాదాయశాఖ కమిషనర్‌కు లేఖలు రాయగా, సిమెంట్ పిల్లర్లు తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సిమెంట్ పిల్లర్లను ఎక్స్‌కవేటర్ సహాయంతో తొలగించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ దేవుడి మాన్యం భూములు అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఎవరికైన లబ్ధిదారులకు ప్రభుత్వం భూములను పంపిణీ చేస్తే వాటికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి హద్దులు తెలుసుకొని నిర్మాణాలు చేపట్టాలన్నారు.

ఓటమిని జీర్ణించుకోలేకే టీడీపీ శ్రేణులపై దాడులు

● నియోజకవర్గ టీడీపీ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ చందు

తుళ్లూరు, మే 23: ఓటమిని జీర్ణించుకోలేకనే టీడీపీ నేతలు కార్యకర్తలపై వైసీపీ రౌడీమూకలు దాడులకు పాల్పడుతున్నాయని నియోజకవర్గ టీడీపీ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ నెలకుదిటి చంద్రశేఖర్ (చందు) గురువారం తుళ్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. పల్నాడు జిల్లాలో ఎన్నికల తరువాత జరిగిన పరిణామాలు, ఎన్నికల ముందు రాజధానిలో బయట నుంచి వచ్చిన రౌడీ మూకలు భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఈ నెల 8న వైసీపీ నేతనని చెప్పుకునే బోరుగడ్డ అనిల్ అండ్ బ్యాచ్ ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు, మీడియా వ్యక్తులపై అర్ధరాత్రి దాడులకు తెగబడ్డారన్నారు. పోలీసులు కేసు నమోదు చేసినప్పటికి అరెస్టు చేయకపోవటం విడ్డూరమన్నారు.







ఘనవిజయం సాధించాలి

అల్లు అరవింద్



ఆశిష్, 'బేబీ' ఫేమ్ వైష్ణవి చైతన్య నటించిన చిత్రం 'లవ్ మీ'. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. దిల్ రాజు, శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్సిత, నాగ మల్లిడి నిర్మించారు. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. ఈ శుక్రవారం విడుదలవుతున్న సందర్భంగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ "ఈ మూవీ కోసం చిత్రబృందం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా ఘనవిజయం సాధించాలి. 'లవ్ మీ' టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్" అని అన్నారు. "లవ్ మీ' డిఫరెంట్ సినిమా. ఈ చాలెంజింగ్ స్క్రిప్ట్‌ను అరుణ్ తెరకెక్కించిన విధానం సూపర్బ్. కొత్తదనాన్ని కోరుకునే ప్రేక్షకులకి ఈ సినిమా తప్పక నచ్చుతుంది" అని నిర్మాత దిల్‌రాజు చెప్పారు. సంగీత దర్శకుడు కీరవాణి మాట్లాడుతూ "ఈ సినిమాతో దర్శకుడు అరుణ్ నాన్ లీనియర్ నేరేషన్‌కు కొత్త నిర్వచనం ఇచ్చారు" అని అన్నారు. చిత్ర దర్శకుడు అరుణ్ భీమవరపు మాట్లాడుతూ "ఈ సినిమాకు సీక్వెల్‌గా 'కిల్ మీ ఇఫ్ యు డేర్' వస్తుంది" అని చెప్పారు. హీరో ఆశిష్ మాట్లాడుతూ "ఈ సినిమా సక్సెస్‌పై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. సంగీత దర్శకుడు కీరవాణి, సినిమాటోగ్రాఫర్ పీసీ శ్రీరామ్ వంటి దిగ్గజాలు ఈ సినిమాకు వర్క్ చేయటంతో లక్కీగా ఫీలవుతున్నాం" అని చెప్పారు.

రాజు యాదవ్ ఓ ఎమోషనల్ రైడ్



టెలివిజన్ కామెడీ షో 'జబర్దస్త్'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు గెటప్ శ్రీను. తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఆయన.. మంచి కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకుల మనుసులు గెలుచుకుని పాపులర్ కమెడియన్‌గా మారారు. ఆయన తొలిసారి హీరోగా నటించిన చిత్రం 'రాజు యాదవ్'. కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. కె.ప్రశాంత్ రెడ్డి, రాజేశ్ కల్లేపల్లి సంయుక్తంగా నిర్మించారు. ఫన్, ఎమోషనల్ రైడ్‌గా తెరకెక్కిన 'రాజు యాదవ్' ఈ రోజే విడుదలవుతున్న సందర్భంగా హీరో గెటప్ శ్రీను మీడియాతో ముచ్చటించారు.

"దర్శకుడు నన్ను కలిసినప్పుడు మొదట నా పాత్ర గురించి చెప్పారు. భలే అనిపించింది. ఆ తర్వాత కథ వినగానే వెంటనే ఒప్పేసుకున్నా. ఈ కథను డైరెక్టర్ వాస్తవ సంఘటనల ఆధారంగా రాసుకున్నా.. క్యారెక్టర్ మాత్రం కల్పితమే. నేను ఇప్పటి వరకు చేసిన పాత్రల్లో అత్యంత సవాల్‌తో కూడుకున్నది ఇదే. ఎప్పుడూ నవ్వుతూ ఉండటం మామూలు విషయం కాదు. కొన్ని సందర్భాల్లో ఈ పాత్రలో వంద శాతం ఇవ్వలేనేమోనని.. ఒక ఆర్టిస్ట్‌గా ఫెయిల్ అయిపోతానేమో అని అనుకున్న సందర్భాలూ ఉన్నాయి. అటువంటి సమయాల్లో దర్శకుడే నన్ను సపోర్ట్ చేశారు. ఈ సినిమాను దర్శకుడు కృష్ణమాచారి చాలా సహజంగా తెరకెక్కించారు. ప్రస్తుత తరం ప్రేక్షకులు రియలిస్టిక్ సినిమాలనే ఇష్టపడుతున్నారు. ఈ సినిమా కూడా సహజత్వం కోరుకునే ప్రేక్షకులందరికీ తప్పక నచ్చుతుంది" అని చెప్పారు.

'మంజుమ్మెల్ బాయ్స్' నిర్మాతలకు ఇళయరాజా లీగల్ నోటీసులు



మలయాళ బ్లాక్‌బస్టర్ చిత్రం 'మంజుమ్మెల్ బాయ్స్' నిర్మాతలకు ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా లీగల్ నోటీసులు పంపారు. కారణం 'గుణ' చిత్రం కోసం ఇళయరాజా స్వరపరిచిన 'కమ్మని ఈ ప్రేమ లేఖలే' పాటను ఈ సినిమాలో వాడడమే. అనుమతి తీసుకోకుండా, రాయల్టీ ఫీజు చెల్లించకుండా ఇలా పాటను ఉపయోగించడం కాపీరైట్ చట్టాన్ని అతిక్రమించినట్లేనని ఇళయరాజా లాయర్ శరవణన్ అన్నాదురై నిర్మాతలకు పంపించిన నోటీసులో హెచ్చరించారు. ఈ విషయంపై 15 రోజుల్లో నిర్మాతలు తగిన విధంగా స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని ఆయన తెలిపారు. కాగా, రజనీకాంత్ ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నటిస్తున్న 'కూలీ' సినిమాలోనూ తను సంగీతం అందించిన 'తంగా మగన్'(1983) చిత్రంలోని 'వా వా పక్కమ్ వా' పాటను కూడా అనుమతి లేకుండా వాడారని ఇళయరాజా, నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్‌కు ఈ నెల 2న నోటీసులు పంపిన సంగతి తెలిసిందే.

దర్శకుడిగా మరో కొరియోగ్రాఫర్



పలు చిత్రాలకు కొరియోగ్రఫీ నిర్వహించిన సతీశ్‌రాజ్ దర్శకుడవుతున్నారు. స్వీయ దర్శకత్వంలో ఎస్.ఆర్. మూవీ జంక్షన్ బేనరుపై ఓ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ సంస్థ లోగోను సీనియర్ నటుడు మురళీమోహన్ ఆవిష్కరించారు. తన ఇష్టదైవం సాయిబాబా కావడంతో 'శ్రద్ధ.. సబూరి' పేరుతో రూపొందించిన పాటను కొరియోగ్రాఫర్లు శేఖర్ మాస్టర్, విజయ్ బిన్నీ, నిర్మాత దామోదర ప్రసాద్ రిలీజ్ చేశారు. మూడు నిముషాల పాటలో మొత్తం కథ అర్థమయ్యేలా చూపించే దర్శకుడే కొరియోగ్రాఫర్ అనీ, ప్రతిభావంతుడైన సతీశ్‌రాజ్ దర్శకుడిగా మారడం ఆనందదాయకం అనీ మురళీమోహన్ చెప్పారు. సభలో పాల్గొన్న అతిథులందరూ దర్శకుడిగా కూడా సతీశ్‌రాజ్ విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ శిరీష, నిర్మాత అర్చన కూడా పాల్గొన్నారు.

కొత్త తేదీన సత్యభామ



కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'సత్యభామ'. ఇందులో ఆమె శక్తిమంతమైన పోలీసాఫీసర్ పాత్ర పోషించారు. ఈ చిత్రం విడుదల కొత్త తేదీకి మారింది. జూన్ 7న 'సత్యభామ'ను విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం గురువారం ప్రకటించింది. నవీన్ చంద్ర కీలకపాత్ర పోషించిన ఈ చిత్రానికి సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మించారు. దర్శకుడు శశికిరణ్ తిక్క స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీ చరణ్ పాకాల. సినిమాటోగ్రఫీ: బి విష్ణు





తెనాలి వార్తలు

ట్రాఫిక్ జామ్‌లతో ఉక్కిరిబిక్కిరి

● తెనాలి ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ కరువు
● నిత్యం ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారుల ఇక్కట్లు
● సమస్య పరిష్కరించాలని పలువురి విన్నపం



గంగానమ్మపేట రోడ్డులో వాహనాలు, ట్రాఫిక్‌జామ్‌లో వాహనదారులు

తెనాలి రూరల్, మే 23: కూరగాయలు కొందామనో.. అనారోగ్యంతో ఆసుపత్రిలో చూపించుకుందామనో.. పిల్లలను స్కూల్‌కి తీసుకువెళ్దామనో.. ఆఫీసులకు వెళ్దామనో ఇతరత్రా పనులమీద వాహనంతో తెనాలి వస్తే ఎప్పటికి గమ్యస్థానానికి చేరుతామో తెలియకుండా ఉంది. అందుకు ప్రధానంగా పట్టణంలో ట్రాఫిక్ జామ్ సమస్య వాహనదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పట్టణానికి రద్దీ సమయమైన ఉదయం, సాయంత్రం అయితే మరింత చికాకు పెడుతున్నాయి. పెరుగుతున్న జనాభా, వాహనాల వాడకానికి తగ్గట్టుగా రోడ్లు విస్తరించకపోవడం ఒక ఎత్తు అయితే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం మరో కారణం. తెనాలిలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టకపోవడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడంలేదు. తెనాలి పట్టణం వర్తక వాణిజ్య వ్యాపార కేంద్రంగా విరాజిల్లడమే కాకుండా విద్య, వైద్యం, ఇతరత్రా వాటికి పెట్టిందిపేరుగా ఉంది. ప్రతిరోజు తెనాలికి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. తెనాలికి చేరే ప్రధాన రోడ్డు మార్గాలపై వాహనాల నియంత్రణకు చర్యటు చేపడితే ట్రాఫిక్ సమస్య కొంతమేర పరిష్కారం అవుతుంది. ఇందుకు ప్రధానంగా తెనాలి చేరుకునే రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఏర్పాటుచేసిన ఇన్- అవుట్ మార్గాల వద్ద చిన్నపాటి రోడ్డుకు రెండు మార్గాలుగా బండరాళ్లు నిలిపారు. అక్కడ పోలీసుల నియంత్రణ లేకపోవటంతో ప్రధాన రహదారికి రాంగ్ రూట్‌లో వాహనదారులు వస్తుండటంతో ఎదురెదురు వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. అది పరిష్కారమవ్వాలంటే తిరిగి ఒక వాహనం వెనక్కు వెళ్లాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఇరువాహనదారుల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ వాహనాన్ని తప్పించి పక్కగా వెళ్లేందుకు కూడా రోడ్డు చిన్నదిగా ఉండటంతో ఎవరో ఒకరు తిరిగి వెనక్కు వెళితే మినహా మిగిలిన వాహనాలు ముందుకు కదిలే పరిస్థితిలేదు. ఒక్కో సమయంలో వాహనదారులు ఎదురు వాహనాన్ని తప్పించబోయి డివైడర్‌కు గుద్దుకుని ప్రాణాలమీదుకు తెచ్చుకుంటున్నారు. అక్కడ రాంగ్ రూట్‌లో వాహనాలు రాకపోకలు జరపకుండా ఉండేలా పోలీసులు లేకపోవడంతో సమస్య ఉత్పన్నమవుతున్నది. ఇక తెనాలి మార్కెట్ ప్రాంతానికి వచ్చేవారు ఎక్కువశాతం ద్విచక్రవాహనాలు, ఆటోలలో వస్తుంటారు. ఆ మార్గాలు చిన్నవిగా ఉండటంతో అక్కడ వ్యాపార దుకాణాల్లో అవసరమైన సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చే వినియోగదారులు వారి వాహనాలను ఆ దుకాణం వద్ద ఉన్న రోడ్డుపై పార్క్ చేస్తుంటారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు. అదేవిధంగా తెనాలి ఫేమస్ జిలేబీ దుకాణాలున్న పాత సత్యనారాయణ టాకీస్ రోడ్డు కూడా నిత్యం వేలాది వాహనాలతో కిక్కిరిసిపోతున్నది. ఇదే రోడ్డు మార్గం నుంచి ప్రైవేట్ ఆసుపత్రులు, మెడికల్ షాపులు, పలు ఎలక్ట్రానిక్స్ మెకానిక్ షాపులు, బ్యాగులు ఇతరత్రా అమ్మకాలు జరిపే పలు షాపులు ఉన్నాయి. ఇందులో వస్తువులు కొనేందుకు సైతం వాహనాలను రోడ్డుపైనే పార్క్‌చేయాల్సి ఉంటుంది. చిన్న రోడ్డుకావడంతో వాహనరాకపోకలకు పార్కింగ్ చేసిన వాహనాలు అడ్డుగా ఉండటం, ఎదురుగా వాహనాలు రావడం వాటిని తప్పించేందుకు రోడ్డు సరిపడకపోవడంతో ఆ రోడ్డు మార్గంలో కూడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇక ప్రధానంగా మహాత్మగాంధీ, బోస్ రోడ్డుల కూడలి వద్ద ట్రాఫిక్ సమస్య మరింతగా ఉంటుంది. ఇందుకు ప్రధానంగా నాలుగు రోడ్ల కూడలి కావడం అక్కడ వాహనాలను నియంత్రించేందుకు ఒక్క పోలీస్‌ను మాత్రమే నియమించడంతో నాలుగువైపుల నుంచి వచ్చే వాహనాలు ఒక్కసారిగా ఎదురెదురుగా వచ్చి ఎటూ వెళ్లే పరిస్థితిలేక ట్రాఫిక్ చక్రబంధంలో ఇరుక్కుపోతున్నాయి. ఉన్న ఒక్క కానిస్టేబుల్ వాహనదారులకు సర్ది చెప్పలేక సతమతమవుతూ చేతులెత్తేస్తున్నాడు. గంగానమ్మపేట, పాతశివాలయం మార్గం, ఉప్పుబజార్ కూడలి వంటి ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి. కొత్తగా ట్రాఫిక్ నియంత్రించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినప్పటికీ వాటితో ఆశించినంత సత్ఫలితాలు ఇవ్వలేదు. అందుకు ప్రధానంగా ట్రాఫిక్ సిగ్నల్స్‌పై వాహనదారులకు అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమయ్యారన్న ఆరోపణలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. సిగ్నల్స్ పలు కూడళ్లలో ఉన్నప్పటికీ వాటికి డిఫాల్ట్ టైం సెట్‌చేసి వదిలేశారు. అక్కడే పోలీసులు ఉండి సిగ్నల్స్ పాటించని వారిని ఆపి కౌన్సెలింగ్ ఇవ్వడం.. అప్పటికీ అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేయడం వంటివి చేయడంలేదు. దీంతో సిగ్నల్స్ ఉన్నా పోలీసులు లేకుంటే వాటిని పాటించేవారు కనిపించడంలేదు.



గాంధీచౌక్ కూడలివద్ద నిలిచిపోయిన ట్రాఫిక్



మార్కెట్ రోడ్డులో నిలిచిపోయిన వాహనాలు

ఇప్పటికైనా ట్రాఫిక్‌జామ్ అయ్యే ప్రధాన కూడళ్లలో తగినంతమంది పోలీసులను నియమించి ట్రాఫిక్‌జామ్ సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రణాళికతో ముందుకు సాగి వాహనదారులు సకాలంలో గమ్యస్థానానికి చేరేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

నేటి నుంచి పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

తెనాలి అర్బన్, మే 23: పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం పట్టణంలో పలు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పదో తరగతికి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల, గంగానమ్మపేట టీఎస్‌రావు హైస్కూల్, మారీసుపేట ఎన్‌సీఆర్‌ఎం హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షలు జరుగుతాయి. ఈ కేంద్రాల్లో ఆయా సబ్జెక్టుల వారీగా 50 నుంచి 250మంది వరకు విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు జేఎంజే కళాశాల, వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల, నారాయణ, చైతన్య కళాశాలలు పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో రెండు సంవత్సరాల విద్యార్థులు సుమారు 2వేలమంది పరీక్షలు రాయనున్నారు.

ఘనంగా వైశాఖ పౌర్ణమి

తెనాలి అర్బన్, మే 23: పట్టణంలో పలు సాయిబాబా ఆలయాల్లో వైశాఖ పూర్ణిమ ఉత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. షిరిడి సాయిబాబా విగ్రహాలను, మందిరాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. రామలింగేశ్వరపేట స్వరాజ్ టాకీస్ వద్ద ఉన్న బాబా ఆలయంలో స్వామి వారిని ఘనంగా ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో బాబాను దర్శించుకున్నారు. అన్నదానం చేశారు.



విద్యాకానుక పుస్తకాలను పరిశీలిస్తున్న అధికారులు

21,716 విద్యా కానుక పుస్తకాలు మంజూరు

పొన్నూరు టౌన్, మే 23: మండలానికి ఈ విద్యా సంవత్సరంలో 21,716 పాఠ్య పుస్తకాలు మంజూరైనట్లు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి విజయలక్ష్మి అన్నారు. గురువారం ఎంఈవో కార్యాలయంలో విద్యాకానుక పుస్తకాలను అధికారులు పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు హాజరైన విద్యార్థుల వివరాలు, వారికి అవసరమయ్యే పాఠ్య, నోట్ పుస్తకాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి ప్రతి విద్యార్థికి కొత్త ప్లాన్ అందజేయటమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా సీఎంవో సుజాత, ఎంఈవోలు ఆర్.శోభచంద్, కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.



వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ శేషన్న

పారిశుధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్

తెనాలి అర్బన్, మారీసుపేట, మే 23: పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ శేషన్న గురువారం పరిశీలించారు. 25, 27వ వార్డులో పినపాడు డ్రెయిన్లు, చెత్తసేకరణను తనిఖీచేశారు. తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నది లేనిది వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొడాలి వీరయ్య మున్సిపల్ పార్కును సందర్శించి మౌలిక వసతులు పరిశీలించారు. పార్కులో వాకింగ్‌చేసే వారిని ప్రశ్నించి సౌకర్యాలను తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగం, అధికారులతో సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఎక్కడా ఎలాంటి అలసత్వం లేకుండా పారిశుధ్య పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పురప్రజలు సమర్పించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలి, మారీసుపేట మే 23: స్థానిక గాంధీనగర్‌లోని శ్రీషిరిడి సాయి వృద్ధాశ్రమంలో గురువారం శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం సభ్యులు అన్నదానం చేశారు. ఎస్‌వీ యోగా సభ్యులు మాజీ ఎస్సీ మిరియాల రుద్రకుమార్, అనూరాధ దంపతుల సహకారంతో ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి, ఆహారం అందజేశారు. కార్యక్రమంలో యోగ సేవా కేంద్రం కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, శ్రీనివాసరావు, అనూష, ఆశ్రమ నిర్వాహకులు సత్యనారాయణ, సునీత, పలువురు యోగ సాధకులు పాల్గొన్నారు.



కీర్తనలు ఆలపిస్తున్న గాయకులు

ఘనంగా అన్నమయ్య జయంతి ఉత్సవాలు

తెనాలి అర్బన్, మే 23: తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. బోసురోడ్డులోని శ్రీవాసవీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రామలింగేశ్వర భక్త సమాజం, అన్నమాచార్య సంకీర్తన బృందం సంయుక్తంగా సంకీర్తన గానం నిర్వహించింది. పలువురు గాయకులు అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. టీవీఎస్ శాస్త్రి, నారాయణ నమోనమో కీర్తన ఆలపించారు. పరుచూరి సుబ్బారావు అన్ని మంత్రములు వెన్నతో నాకు కలిగే వెంకటేశ అనే కీర్తన ఆలపించారు. కొండపి వసుంధర బృందం ఆలపించిన కీర్తనలు శ్రోతలను అలరించాయి. పెరవలి వంశీకృష్ణ, నాగసాయి వాయిద్య సహకారం అందించారు. కొండపి శ్రీనివాసరావు, బాలచంద్రమౌళి, కేశవ, శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

మాతృశ్రీ జయలక్ష్మమ్మ జయంతి



మాతృశ్రీ జయలక్ష్మమ్మ చిత్ర పటానికి ప్రత్యేక అలంకరణ

తెనాలి, మారీసుపేట మే 23: స్థానిక గంగానమ్మపేట శ్రీవిద్యాపీఠంలోని శ్రీసాలిగ్రామ మఠం ట్రస్ట్‌లో గురువారం ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామిజీ) ఆధ్వర్యంలో మాతృశ్రీ జయలక్ష్మమ్మ 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, సామూహిక సంకీర్తనలను ఆలపించారు. ఈ సందర్భంగా బాలస్వామిజీ మాట్లాడుతూ మాతృశ్రీ జయలక్ష్మమ్మ లీలను, బుద్ధపౌర్ణమి విశిష్టతను భక్తులకు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ట్రస్‌చైర్మన్ నంబూరి కృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ ముద్దాభక్తుని రమణయ్య, ఉప్పల నాగేశ్వరావు, గోపు రామకృష్ణ, ఆళ్వార్ శ్రీనివాసరావు, అనూష, సామ్రాజ్యం, రాణి, వరలక్ష్మి, జయలక్ష్మి, మాతృమండలి, లలిత సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

తెనాలి, మారీసుపేట మే 23: స్థానిక బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద అన్నదాత సుఖీభవ తెనాలి వారి ఆధ్వర్యంలో చలివేంద్రంలో చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. గురువారం అన్నదాత సుఖీభవ సభ్యులు దావులూరి గౌతమబుద్ధ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, వెలగపూడి స్వర్ణశ్రీ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు వెలగపూడి శ్రీనివాసరావు, చంద్రమణి దంపతుల సహకారంతో చల్లని మజ్జిగను, తాగునీరును పట్టణ ప్రజలకు, పాదచారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుర్రా శ్రీనివాసరావు, దూళిపూడి శ్రీరామూర్తి, కె.శ్రీనివాసరావు, రాచకొండ మురళీకృష్ణ, వి.వి. ప్రతాప్, పోతరాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కులంపేరుతో దూషించి, దాడిచేశారని ఫిర్యాదు

తెనాలి రూరల్, మే 23: కులంపేరుతో దూషించి దాడికి పాల్పడ్డారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మండలంలోని కొలకలూరు గ్రామానికి చెందిన ఉన్నం అరుణ్‌కుమార్ అతడి స్నేహితులు కూచిపూడి కిరణ్, ఉన్నం గోపిలు గురువారం ఖాజీపేట వద్ద ఉన్న పెట్రోల్ బంకులో ద్విచక్రవాహనానికి ఆయిల్ కొట్టించుకునేందుకు వెళ్లారు. ఆ సమయంలో గతంలో అతడితో వివాదం ఉన్న ముగ్గురు యువకులు అరుణ్‌కుమార్‌ని కులం పేరుతో దూషించి దాడిచేశారు. దాడిలో గాయపడిన అరుణ్‌ను అతడి స్నేహితులు తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దాడిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ (కులదూషణ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.



విశేష పూజల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా విశ్వేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

తెనాలి అర్బన్, మే 23: సుల్తానాబాద్‌లోని శ్రీగంగా కాశీ అన్నపూర్ణాదేవి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. విశేష పూజలు, లక్ష మల్లెల అర్చన, హారతి కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీసభ్యులు బత్తుల శ్రీనివాసరావు, కుంచాల సాంబయ్య, వీరయ్య, అనీల్, హనుమంతరావు పాల్గొన్నారు.

రైలు ఢీ కొని వ్యక్తి మృతి



మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

తెనాలి క్రైం, మే 23: ప్లాట్‌ఫారం దాటుతుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. తెనాలి రైల్వే పోలీసుల వివరాల మేరకు గురువారం తెల్లవారు ఝామున తెనాలి రైల్వే స్టేషన్‌లో 60-65 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తి 3వ ప్లాట్ ఫారం దిగి 4వ నెంబరు ప్లాట్ ఫారం ఎక్కుతుండగా రైలు ఢీకొని మృతిచెందాడు. మృతుని ఒంటిపై బ్లూరంగు లుంగీ, ఇటుకపొడి రంగు చొక్కా ధరించి ఉన్నాడని, మృతుని వద్ద ఎలాంటి వ్యక్తిగత ఆధారాలు లభించకపోవడంతో కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



రంగస్థల కళాకారుడు కోటేశ్వరరావు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మా ఏపీ అధ్యక్షుడు దిలీప్‌రాజా తదితరులు

కాళిదాసు కోటేశ్వరరావుకు ఘన నివాళి

తెనాలి, మారీసుపేట, మే 23: నాటకరంగంలో పౌరాణిక, సాంఘీక నాటకాలకు ఎనలేని కృషిచేసిన రంగస్థల నటుడు, హాస్యనట చక్రవర్తి కాళిదాసు కోటేశ్వరరావు చిరస్మరణీయుడని మా ఏపీ అధ్యక్షుడు దిలీప్‌రాజా అన్నారు. స్థానిక బోసురోడ్డులోని రంగస్థల నటుడు కోటేశ్వరరావు కాంశ్య విగ్రహం వద్ద గురువారం ఆయన 40వ వర్ధంతిని పట్టణ కళాకారుల సంఘం, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మా ఏపీ అధ్యక్షుడు దిలీప్‌రాజా పాల్గొని, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి పట్టణ రంగస్థల కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడుగా కోటేశ్వరరావు పౌరాణిక, సాంఘిక నాటక రంగానికి ఎనలేని సేవలు చేశారన్నారు. వారి విగ్రహాన్ని తెనాలి బండ్‌పై ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరారు. అనంతరం పేద మహిళా కళాకారులకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బారావు, దీపాల సుబ్రహ్మణ్యం, లక్ష్మీతులసి, పెదనాగమణి, సత్యవతి, శివపార్వతి, తులసి, కోలా వాసు, పి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి ఇసుక తవ్వకాలకు ప్రయత్నం

● రెండు జేసీబీలను సీజ్ చేసిన పోలీసులు

తుళ్లూరు, మే 23: మండలపరిధిలోని ఉద్దండ్రాయునిపాలెం రీచ్‌లో ఇసుక అక్ర మ రవాణా చేయటానికి ప్రయత్నించిన జేసీబీలను మైనింగ్, ఎస్ఈబీ అధికారులు పట్టుకొని బుధవారం రాత్రి సీజ్ చేశారు. దీనిపై తుళ్లూరు సీఐ-2 అనురాధ దొంగతనం, అక్రమ మైనింగ్ సెక్షన్‌ల కింద నమోదు చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా.. వైసీపీ నేతలు దౌర్జన్యంగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



సాయిబాబాకు లక్ష మల్లెలపూజ చేస్తున్న అర్చకుడు

ఘనంగా అన్నమయ్య జయంతి, వైశాఖ పూర్ణిమ

తెనాలి అర్బన్, మే 23: పట్టణంలోని ఆలయాలలో గురువారం అన్నమయ్య జయంతి వైశాఖపూర్ణిమ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోసురోడ్డులోని సీతారామ మందిరంలో మహిళలు అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. ప్రధాన అర్చకులు అగ్నిహోత్రం నరసింహాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. షిరిడిసాయిబాబా ఆలయంలో లక్ష మల్లెల పూజ నిర్వహించారు. హారతి, అభిషేకం కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాబా చిత్రపటంతో భక్తులు నగర సంకీర్తన చేశారు.



రామాలయంలో అన్నమయ్య కీర్తనల ఆలాపన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

మహిళలు స్వతంత్ర శక్తిగా ఎదగాలి

● మేజర్ పారుల్ శర్మ



ప్రసంగిస్తున్న మేజర్ పారుల్‌శర్మ

పెదకాకాని, మే 23: మహిళలు స్వతంత్ర శక్తిగా ఎదగాలని వారి కాళ్ళపై వారు నిలబడే ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్.సి.సి డైరెక్టరేట్, ఏడీ ట్రైనింగ్ ఆఫీసర్ మేజర్ పారుల్ శర్మ అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిస్తున్న 10ఏ బెటాలియన్ బాలికల వార్షిక శిక్షణ శిబిరాన్ని ఆమె గురువారం సందర్శించారు. పది రోజులు పాటు నిర్వహించనున్న ఈ శిబిరంలో రెండోరోజు కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి బాలికల క్యాడెట్స్‌కు ఆయుధాలను ఉపయోగించే తీరు, డ్రిల్, టెంట్ పిచింగ్ అంశాలలో శిక్షణను అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేజర్ పారుల్ శర్మ క్యాడెట్స్ నుద్దేశించి ప్రసంగిస్తూ బాలికలు డిఫెన్స్ రంగాలపై ఆసక్తి చూపాలని, స్వతంత్రంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వి.ఎస్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేజర్ అవినాష్ పట్వాల్, వీవీఐటీ ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఆళ్ల శ్రీవాణి, గుంటూరు బెటాలియన్ ఎన్ఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విష్ణుప్రసాద్

ఉపాధిహామీ పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేయాలి

● ఎంపీడీవో విష్ణుప్రసాద్

కొల్లిపర, మే 23: ఉపాధిహామీ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎంపీడీవో విష్ణుప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉపాధిహామీ పనులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విష్ణుప్రసాద్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కూలీలు సమయపాలనను తప్పనిసరిగా పాటించాలన్నారు. కూలీలకు కొలతలను బట్టి వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలోడీఆర్‌డీఏ ఏపీవో రవి, పరిపాలనాధికారి చంద్రమోహన్, ఈవోపీఆర్‌డీ పూర్ణశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు నూతన యాజమాన్య పద్ధతులను పాటించాలి

● ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంధ్యాదేవి



కొల్లిపరలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, రావెప్ విద్యార్థినులు

కొల్లిపర, మే 23: నూతన యాజమాన్య పద్ధతులు పాటించి పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంధ్యాదేవి అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపరలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, రావెప్ విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. రైతులకు సేంద్రియ వ్యవసాయం పద్ధతులు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యాదేవి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండిస్తే నాణ్యమైన ఉత్పత్తులు సాధించటానికి అవకాశం ఉందన్నారు. రసాయనిక ఎరువులను అధికంగా వాడటం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలియజేశారు. రైతులు సేంద్రియ ఎరువులను వాడి భూసారాన్ని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సువర్ణలత, ఏఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో రాజకుమారి

కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

● ఆర్వో రాజకుమారి

మంగళగిరి సిటీ, మే 23: మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి జూన్ 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు సహకరించాలని జాయింట్ కలెక్టరు, మంగళగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజకుమారి కోరారు. మంగళగిరి ఆర్వో కార్యాలయంలో గురువారం ఆమె వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు, కౌంటింగ్ ఏజెంట్లతో సమావేశం ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ వివరాలను తెలియజేశారు. ఆర్వో రాజకుమారి మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సివిల్, మెకానికల్ బ్లాకు మొదటి అంతస్తు రూమ్ నెం: 206లో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. 4వ తేదీ ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఉదయం ఆరున్నర గంటలకల్లా కౌంటింగ్ హాలుకు చేరుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లు లోపలికి అనుమతించరని చెప్పారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల సిబ్బందికి సహకరించాలని, కౌంటింగ్ హాల్లో ప్రశాంతతకు భంగం కలిగించని కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని విజ్ఞప్తిచేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్‌ను కౌంటింగ్‌కు ముందురోజు సాయంత్రం అభ్యర్థులు ఏజెంట్ల సమక్షంలో యూనివర్సిటీలోని మెకానికల్ బ్లాకు మొదటి అంతస్తు రూమ్ నెం.216లో భద్రపరుస్తారన్నారు. కౌంటింగ్ హాల్లో ఈవీఎం ఓట్ల లెక్కింపు కోసం 14టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం మూడు టేబుళ్లు, ఈటీపీబీఎస్ లెక్కింపునకు ఒక టేబుల్ ఏర్పాటు చేస్తామని, టేబుళ్ల వారీగా కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని ఆర్వో రాజకుమారి సూచించారు.

ముగిసిన నృసింహుడి జయంత్యుత్సవాలు

మంగళగిరి సిటీ, మే 23: మంగళాద్రి క్షేత్రంలో ఐదు రోజులుగా జరుగుతున్న నృసింహుని జయంత్యుత్సవాలు గురువారంతో ముగిశాయి. దిగువ సన్నిధిలోని కృష్ణ దేవరాయ ముఖమండపంలో ఉదయం నారసింహ మూలమంత్ర హోమం, యాగశాలలో మహాపూర్ణాహుతి, స్వామికి శాంతికల్యాణం నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవీ, భూదేవీ సమేత నృసింహస్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం చేశారు. దేవస్థానం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం మెయిన్ బజారు మీదుగా మిద్దె సెంటరును చేరుకుని తిరిగి అదేమార్గంలో ఆలయానికి విచ్చేసింది. దేవస్థానం ఈవో, దేవదాయశాఖ సహాయ కమిషనరు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాసవీ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.సూర్యవేణుగోపాలకృష్ణ, భక్తబృందం ప్రతినిధులు ఆలేటి నాగలక్ష్మి, గాదంశెట్టి సుజాత, కనకదుర్గ, భారతి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



ఉభయ దేవేరులతో గ్రామోత్సవంలో పాల్గొన్న లక్ష్మీనృసింహ స్వామి